PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 22 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## 23 నుంచి ట్రూ కలర్స్ ఐపీఓ.. షేర్ల ధరలు ఎంతంటే..

**ముంబై:** డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్ల దిగుమతి, పంపిణీదారు ట్రూ కలర్స్ కంపెనీ ఐపీఓకి సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.128 కోట్లు సమీకరించనుంది. ఇందుకు ధరల శ్రేణి రూ.181%-%191గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మంగళవారం (సెప్టెంబర్ 23న) ప్రారంభమై... గురువారం ముగిస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు సెప్టెంబర్ 22నే బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. సమీకరించిన నిధుల్లో మూలధన అవసరాలకు రూ.48.90 కోట్లు, రుణ చెల్లింపులకు రూ.40.40 కోట్లు మిగిలిన ధనాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జీవైఆర్ క్యాపిటల్ అడ్వైజర్స్ బుకింగ్ రన్నింగ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# పౌరులకు 'డబుల్ బొనాంజా'



- జీఎస్టీ సంస్కరణలతో ఆత్మనిర్భరత
- దేశవ్యాప్తంగా అభివృద్ధి ఇక వేగవంతం
- స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం
- పేదలు, మధ్య తరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి
- దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాలి
- దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు

3లో




## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

- శ్రీలంక మహిళపై ఈడీ దర్యాప్తు
- భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు
- నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది.

3

# చిత్తూచిత్తూల బొమ్మ.. శివునీ ముద్దులగుమ్మ

- రాష్ట్రవ్యాప్తంగా మొదలైన బతుకమ్మ పండగ
- ఎంగిలిపూల బతుకమ్మల వద్ద మహిళల సందడి
- ప్రభుత్వ ఆధ్వర్యంలో వరంగల్‌లో ఘనంగా వేడుక
- కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి,
- మంత్రులు కొండా సురేఖ, సీతక్క



హైదరాబాద్

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైంది. తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల, గులాబీ, బంతి పూలతో అందంగా పేర్చిన ఎంగిలి పూల బతుకమ్మల చుట్టూ.. ఏమేమీ పువ్వొప్పునే గౌరమ్మా.. ఏమేమీ కాయొప్పునే..!!, బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడి, పాడిన మహిళా లోకం తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలకు ఆదివారం - మిగతా2లో



# ప్రభుత్వ భూములెన్ని?!

- పేదలకు పంపిణీ చేసినవి ఎన్ని.. మిగులెంత?
- గ్రామస్థాయి నుంచి నిషేధిత జాబితా నవీకరణ
- ఐదు రకాల ఫార్మాట్లతో వివరాల నమోదు

2

## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు



- 50 లక్షల ప్రయాణికులకు చేరిక
- వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లింది
- ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు

## కొత్త వారికే వీసా వార్షిక రుసుము

- 'హెచ్1బీ' వీసా ఫీజు పెంపుపై వైట్ హౌస్ కీలక ప్రకటన
- నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాలి
- ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే
- ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదు

3లో



## దంచికొట్టిన వాన

- హైదరాబాద్‌లో పలు కాలనీలు జలమయం
- మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో పొంగిన వాగులు
- రాకపోకలు బంద్.. దెబ్బతిన్న మొక్కజొన్న, పత్తి పంటలు
- భువనగిరి జిల్లాలో 11.2 సెం.మీ. వర్షపాతం
- పిడుగుపాట్లకు ఇద్దరు మహిళల మృతి
- శ్రీశైలం 10 గేట్లు, సాగర్ 26 గేట్లు ఎత్తివేత
- నేడూ భారీ వర్షాలు.. 25న బంగాళాఖాతంలో అల్పపీడనం

# మిడిల్ క్లాస్‌కు మెలోడీ!

## నేటి నుంచే జీఎస్టీ 2.0




- మధ్యతరగతి ప్రజలకు కాస్త ఆదా
- 5%.. 18%..40%... ఇకపై ఈ మూడే శ్లాబ్‌లు
- కిరాణా సరుకులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ 5 శాతంలోకి
- ఔషధాలు, వైద్య సంబంధ పరికరాలపైనా పన్ను తగ్గింపు..
- బీమా పాలసీ ప్రీమియంలపై పూర్తిగా పన్ను మినహాయింపు
- కుటుంబాన్ని బట్టి నెలకు రూ.1700%-%2200 మిగిలే చాన్స్
- 40 శాతంలోకి సిగరెట్లు, పాన్‌మసాలా, గుట్కా
- సిమెంటు సహా నిర్మాణ సామగ్రిపై తగ్గింపు
- రోడ్లపైకి మరిన్ని చిన్నకార్లు
- 1500 సీసీ దాటిన ఎస్‌యూవీలు, హైఎండ్ కార్లపై 40% పన్ను
- అంతిమ ప్రయోజనాలు ప్రజలకు చేరేలా ప్రభుత్వం పర్యవేక్షణ

న్యూఢిల్లీ

వివిధ వస్తువులపై సవరించిన కొత్త పన్ను రేట్లు సోమవారం నుంచి అమల్లోకి రాబోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తూ ... జీఎస్టీ 2.0గా పేర్కొంటున్న ఈ సవరణలతో చాలా వస్తువుల ధరలు మారబోతున్నాయి. మధ్యతరగతి భారతావనికి ఈ పన్నుల మార్పు ఎంతో మేలు చేస్తుందని, చాలా వస్తువుల ధరలు తగ్గుతాయని ప్రభుత్వం చెబుతోంది. ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ సైతం ఇదే చెప్పారు. ఈ నేపథ్యంలో అసలు జీఎస్టీ మండలి చేసిన సవరణల వల్ల ఎవరికి లాభం? ధరల్లో హెచ్చుతగ్గులు ఏ రకమైన ప్రభావం చూపబోతున్నాయి సేల్స్‌ట్యాక్స్, వ్యాట్, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ సహా పలు రకాల పరోక్ష పన్నులన్నిటినీ తొలగిస్తూ 2017 జూలై నుంచీ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) అమల్లోకి వచ్చింది. తక్కువ - మిగతా3లో




# దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

- సిద్ధంగా ఉండాలని పోల్ అధికారులకు ఈసీ ఆదేశం
- సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్నద్ధం కావాలి
- ఓటర్ లిస్ట్ క్లీనప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్-నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్లు సంకేతాలు
- రాబోయే 10-15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలి
- గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు.

3లో

# దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన

శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్

ఈనెల 22 నుండి అక్టోబర్ 4 వరకు ఉత్సవాలు

ఆశ్రమ నిర్వాహకులు

శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామీజీ





సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 21( ప్రభాస్ సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది..ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.ప్రతి ఏటా కొత్త రకంగా శోభాయాత్ర నిర్వహిస్తారు..ఈనెల 22 సోమవారం నుండి అక్టోబర్ 4 శనివారం వరకు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అని ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ తెలిపారు. సోమవారం మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అవతారం, రెండవరోజు శ్రీ గాయత్రీ దేవి అవతారం, మూడవరోజు శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అవతారం, నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవి అవతారం, ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం, ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారం, ఏడవ రోజు శ్రీ మహాచండీ దేవి అవతారం, ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతి దేవి ( మూలనక్షత్రం) అవతారం, 9వ రోజు శ్రీ దుర్గా దేవి అవతారం, 10వ రోజు శ్రీ మహిషాసుర మర్దని దేవి అవతారం, 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారాలతో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిస్తుంది, 12వ రోజు మహాచండి పూర్ణహుతి, మహాప్రసాద నైవేద్యం, 04-10-2025 శనివారం రోజున ఉదయం 9 గంటలకు 108 కళ శంభులతో ప్రాచీన శివాలయం నుండి రామాలయం నుండి అన్నపూర్ణేశ్వరి ఆశ్రయ%శీ% వరకు గ్రామ మహిళలచే అమ్మవారికి శతఘటభిషేకం కార్యక్రమం జరుపబడును. గ్రామ,మండల ప్రజలు దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని శ్రీ శ్రీ శ్రీ శంకరనంద స్వామీజీ కోరారు.

# బడా బాబుల కోసమే అలైన్మెంట్ మార్పు

త్రిబుల్ ఆర్ రోడ్డు కోసం బలవంతంగా రైతుల నుండి భూ సేకరణ వెంటనే ఆపాలి

2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ సేకరణ చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21:** రీజనల్ రింగ్ రోడ్ కోసం మార్చిన అలైన్మెంట్ ను తక్షణమే వెనక్కి తీసుకోలవాని, రియల్ ఎస్టేట్ వెంచర్లు బడా బాబుల ప్రయోజనాల కోసం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను మార్చడం దారుణమని, రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తే రైతులకు అండగా సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సంగారెడ్డిలో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండాపూర్, సంగారెడ్డి, చౌటకూర్, హత్నుర మండలాల గుండా రీజనల్ రింగ్ రోడ్ కోసం రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ సేకరణ చేయాలన్నారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం, రియల్ ఎస్టేట్ వెంచర్ల యజమానుల ప్రయోజనాల కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని అన్నారు కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే పాత అలైన్ మెంట్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మల్లేశం, మాణిక్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

# శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం

: తాడేపల్లి హనుమత్ ప్రసాద్....

ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం....

ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ ఎస్ ఎస్ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి శ్రీ తాడేపల్లి హనుమత్ ప్రసాద్ గారు ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబంవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. కుటుంబ విలువలు కాపాడాలి, స్వదేశీ వస్తువులను వాడాలి, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులకు కట్టుబడటం,



సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ భూనిర్వాసితులకు అండగా ఉంటాం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21( ప్రభాత సూర్య):** భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల త్రిబుల్ ఆర్ భూనిర్వాసితులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ని కలవడం జరిగింది. తదానంతరం రాజభవన్ రోడ్ లోని దిల్కుషా గెస్ట్ హౌస్ లో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రీజినల్ రింగ్ రోడ్డు ఇతర ప్రాంతాలలో దాదాపు 40 నుండి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు మా మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్ లో గల దివిస్ కంపెనీని కాపాడడం కోసం కొంతమంది రాష్ట్ర ప్రభుత్వ పెద్దల బినామీల భూములను కాపాడడం కోసం నారాయణపురం మండలంలో ఔటర్ రింగ్ రోడ్డు నుండి కేవలం 28 నుండి 30 కిలోమీటర్ల దూరంలోనే అలైన్మెంట్ చేస్తున్నారని మా ప్రాంతం హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉంటుంది, అది ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతం కాబట్టి ఇక్కడ భూముల ధరలు అధికంగా ఉన్నాయి. అందులోను పంటలకు అనుగుణంగా ఉన్న సారవంతమైన భూములు ఈ భూములన్నీ కూడా ఎకరం, రెండెకరాలు, మూడెకరాలు ఉన్న రైతుల భూములే ఉన్న సన్నకారు రైతుల భూములు మొత్తం అలైన్మెంట్లో పోతున్నాయి కాబట్టి ఇట్టి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ఇతర ప్రాంతాలలో లాగా 40 నుండి 50 కిలోమీటర్ల దూరంలో వేయాలని అక్కడ భూముల ధరలు తక్కువగా ఉండడంతో పాటు ప్రభుత్వానికి దాదాపు 2000 కోట్ల అదనపు భారం తగ్గుతుందని అప్పుడు ఆ రోడ్డు పూర్తిగా వృత్తాకారంలో ఉంటుంది.కావున కేంద్ర ప్రభుత్వం మాకు సహకరించాలని నారాయణపురం మండల భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు పల్లె పుష్పాల్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు లకు విన్నవించుకొని తదనంతరం వినతిపత్రం అందజేయడం జరిగింది. దానికి వారు స్పందిస్తూ ఈ ప్రాజెక్టు ఇంకా భారత ప్రభుత్వం దృష్టికి రాలేదు కాబట్టి మా ప్రభుత్వం దృష్టికి రాగానే దీనిమీద ఖచ్చితంగా రైతుల పక్షాన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ భూనిర్వాసితుల పక్షాన భారతీయ జనతా పార్టీ పూర్తి అండదండగా ఉంటుందని అవసరమైతే రైతులతో కలిసి భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డా ప్రకాష్ రెడ్డి,నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు డా నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర





కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,సంస్థాన్ నారాయణపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, గుండె మల్లేష్ యాదవ్,పల్లె శేఖర్ రెడ్డి, నడికుడి అంజయ్య, మన్నే నరేందర్ రెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి, గుప్త నరేందర్ రెడ్డి,పొట్ట ప్రభాకర్ గౌడ్, జాల వెంకటేష్,వర్ధం నాగార్జున, గాజుల భగత్, గుండె బుచ్చయ్య,గుండె జంగయ్య, సుక్క గోపాల్,వడ్డేపల్లి స్వామి, యశోద, జాల లింగస్వామి, వర్ధన్ శేఖర్, చిలువేరు స్వామి శికిలమ్మెట్ల రాజు,కొలను వాసుదేవ్, లింగయ్య,మేకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం పెన్షన్ల పెంపు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్



**గట్టుప్పల్ ప్రభాత సూర్య 21** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో మంగళవారం (23-09-2025) బీమనపల్లి శంకర్ అధ్యక్షతన పెన్షన్ల పెంపు కోసం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామానికి చెందిన పెన్షనుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశంలో మహిళా పెన్షన్ దారులు గోవింద్ నరేష్ సన్మానం చేసి, తమ అభినందనలు తెలిపారు. సమావేశంలో పెట్టిన డిమాండ్లు: వృద్ధులు, వితంతువులకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.2,000 నుండి రూ.4,000కు పెంచాలి. వికలాంగుల పెన్షన్‌ను రూ.4,000 నుండి రూ.6,000కు పెంచాలి. హక్కు ఉన్నా వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు పెన్షన్ రాని వారికి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి. ఈ సందర్భంగా మంగళవారం (23-09-2025)లిన మునుగోడులో జరుగనున్న సమావేశానికి గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలియజేయగానే, గ్రామంలోని పెన్షన్ దారులు స్వచ్ఛందంగా పాల్గొనేందుకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్, చిన్న సైదులు, నర్సింహ, పెంటయ్య, రాములు, మల్లయ్య, సత్తయ్య, లింగయ్య, లచ్చయ్య, యాదయ్యతో పాటు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు- యండి రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్, పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పథకాలు ప్రవేశ పెట్టాడు ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజనపథకం వితంతువులు విడాకులు తీసుకున్న వారు అనాధలు అవివాహిత మహిళల కోసం50,వేలరూపాయలు సహాయం రేవంత్ అన్న కాసహారామిస్కిన్ ల కోసం ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపిడ్ వాహనాలు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు గ్రాంట్ లాంటి పథకాలు ప్రవేశ పెట్టి మైనార్టీల సంక్షేమ కోసం ముందడుగువేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్,రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మైనార్టీ సోదరులు యండి రహీం షరీఫ్.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి...

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపూనగర్, గోపినగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులను, పలు సమస్యలపై పాదయాత్ర చేసి పరిశీలించిన కార్పొరేటర్ అనంతరం బాపునగర్ లో పూర్తయిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సిసి రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా దసరా నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని దుర్గా దేవి ఆలయం వద్ద త్వరితగతిన మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు. సీసీ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతగా క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ముక్రమ్, నర్సింహా రెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, బిచ్చయ్య, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్, సతీష్, రమేష్, అక్షయ్, ఖలీం, షైక్ రబ్బానీ, షైక్ ముహమ్మద్, నదీమ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు

-ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకులు,టెలీకాం అడ్వైజరీ మెంబర్ షేక్ ఇమామ్ బాయ్

-వెనబడిన దూదేకుల కులస్తులకు కు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత దూదేకు సంఘం జిల్లా నాయకులు టెలికామ్ అడ్వైజరీ మెంబర్ షేక్ ఇమామ్ బాయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన మరియు రేవంతన్న కా సహారా పథకాలు ప్రవేశపెట్టడం హర్షణియమని సమాజం ఆర్థికంగా బాగా వెనకబడిన దూదేకుల కులాన్ని ప్రోత్సహించే విధంగా ప్రత్యేక స్కీములు పెట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి







-ఊర చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన...
-దండు మల్కాపురం గ్రామంలో మహిళా భవనం ప్రారంభం....
-దండు మల్కపులో దాహం తీర్చే ఊట బావులు ప్రారంభం....
-మృతుల కుటుంబాల పరామర్శ...

**చౌటుప్పల్. సెప్టెంబర్ 21. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో నీటి ఎద్దడిని నివారించడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో రూ. 60 లక్షల నిర్మాణ వ్యయంతో అభివృద్ధి చేసిన రెండు ఊట బావులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. పారిశ్రామిక పార్కులో ఒక ఊట బావి, దండు మార్కాపురం గ్రామంలో మరొక ఊట బావుల నిర్మాణానికి సహకరించిన ఐఓసీఎల్ సిబ్బందికి పుష్పగుచ్చాలు అందజేసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘనంగా వారిని సన్మానించి అభినందించారు. చౌటుప్పల్ మండలం, చిన్న కొండూరు గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ రజక కమ్యూనిటీ హాల్ భవనం తో పాటు,దండు మల్కాపురం గ్రామంలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా భవనంను ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే చౌటుప్పల్ పట్టణంలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న లక్ష్మీ స్టీల్ షాప్ ఎంపోరియం యజమాని డాకోజి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి డాకోజీ యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిర్కా అంజిరెడ్డి, అలాగే చౌటుప్పల్ పట్టణం తంగడపల్లి రోడ్డులో ఇటీవల మరణించిన పబ్బు శివకుమార్ గౌడ్ ల స్వగృహాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ఊర చెరువు సుందరికరణకు 3.1 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేపట్టారు. సుందరీకరణ భాగంలో చెట్ల తొలగింపు, చెరువు కట్ట పటిష్టమయ్యే పనులు, కట్ట వెడల్పు పనులతో పాటు గ్రీనరీ రైలింగ్ వంటి వివిధ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ సైదులు గౌడ్,బత్తుల విప్లవ కుమార్ గౌడ్,బొంగు జంగయ్య గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, బొబ్బిళ్ళ మురళి, చింతల సాయిలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాచ్యతండ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వాచ్యతండా గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వాచ్య తండా మాజీ సర్పంచ్ దేవిలాల్ తో సహా గ్రామంలో ఉన్న నాయకులకు శాలువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్రి నరసింహ, శివరాత్రి విద్యాసాగర్, జక్కిడి ధనవంతు రెడ్డి, గడ్డం మురళీధర్ రెడ్డి, మన్నే ఇంద్రసేనారెడ్డి, రాచకొండ గిరి, నలపరాజు రమేష్, గడ్డం నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కుమ్మర సంఘం మండల అధ్యక్షులుగా సిలువేరు శ్రీనివాస్ నియామకం







**చౌటుప్పల్.సెప్టెంబర్ 21. ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ల ఆదేశానుసారం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ మండలంలోని 12 గ్రామాల కుమ్మరి కులస్తులందరి సమక్షంలో చౌటుప్పల్ మండల కమిటీని ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. చౌటుప్పల్ మండలం 12 గ్రామాల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులందరి ఆమోదంతో చౌటుప్పల్ మండల అధ్యక్షులుగా సిలివేరు శ్రీనివాస్ ను, అసోసియేట్ అధ్యక్షులు గా సిలువేరు నరేష్ ని, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి ముత్యాలు ను,కోశాధికారిగా సిలివేరు లింగస్వామి ని,మండల గౌరవ అధ్యక్షులుగా సిలువేరు జంగయ్య లను కమిటీ సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి దేవాలయంలో నామినేటెడ్ పదవి కుమ్మరికి ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. అంతేకాకుండా గ్రామదేవతల దగ్గర పూజారులుగా కుమ్మరులే ఉండాలని అన్నారు. 50 సంవత్సరముల లోపు ఉన్న వృత్తిదారునికి ప్రభుత్వం పింఛన్ ఇవ్వాలని ప్రతి జిల్లాలో వృత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర వృత్తిదారుల అధ్యక్షులు గుండాల గోవర్ధన్,వృత్తిదారుల విభాగం రాష్ట్ర నాయకులు గంగాధరి జంగయ్య, జిల్లా కమిటీ తాడూరు సత్యం, గుమ్మడెల్లి భాస్కర్, నారాయణపురం సంఘ నాయకులు బొడ్డుపల్లి రాజు,12 గ్రామాల కులస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గూడపూర్ గ్రామాన్ని సందర్శించిన డా!! ఈఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్



**మునుగోడు సెప్టెంబర్ 21, (ప్రభాత సూర్య)** డా!! ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ డైరెక్టర్ ఇరిగి దిండ్ల అశోక్ ఆదివారం సాయంత్రం మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామాన్ని మాజీ సర్పంచి జ్యోతి నాగేంద్ర ప్రసాద్ ఆహ్వానం మేరకు సందర్శించడం జరిగింది. ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజల కోరిక మేరకు గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనం, ఎస్సీ కాలనీ సందర్శించడం జరిగింది. మరణించిన దర్శనం నాగార్జున కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడంతో పాటు నాగార్జున్ పిల్లల విద్యకు సంబంధించి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సారదులు.గొరిగే శంకర్.బండమీది కిరణ్., గ్రామ ప్రజలు ఖమ్మంపాటి నరసింహ, దేశిడి వెంకన్న, దేసిడి పెద్ద వెంకన్న, పగడాల నాగయ్య, దర్శనం శ్రీనివాస్, అక్కెనపల్లి సతీష్, నారి మల్లయ్య, కంచి యాదయ్య, దోర శ్రీశైలం, ఉప్పరి యాదగిరి, జీడిమడ్ల ప్రవీణ్, నవీన్ మహిళలు జయమ్మ, కలమ్మ, రాధా యువకులు దేసిడి కృష్ణ, దర్శనం ప్రసాద్, దర్శనం ప్రకాష్, దర్శనం నాని, శివ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం...!







-ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆస్పత్రి సౌజన్యంతో....
-కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...
-ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన...
-ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.సెప్టెంబర్ 21. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వారి మాతృమూర్తి స్వర్గీయ కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిని ఆప్యాయంగా పలకరించి వారికి అందుతున్న ఉచిత కంటి వైద్య తీరును స్వయంగా ఆయన పరిశీలించారు.వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు.అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు.మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటి వరకు నిర్వహించిన 8 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 5789 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1248 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, బొబ్బిళ్ళ మురళి,చింతల సాయిలు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు,కంటి వైద్య నిపుణులు, ప్రజలు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండలం కేంద్రంలో చిలిపిచేడు మాజీ జెడ్పీటిసి శేష సాయి రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రభాకర్ సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21 :** కౌడిపల్లి మండల కేంద్రంలో చిలిపిచేడ్ మండల మాజీ జడ్పీటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత గంగాధర్, అభిష్కాన్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, దాడిగా నరేష్, సాయి శరణ్ గౌడ్, రవి యాదవ్,నరేష్,సందీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామం లో బతుకమ్మ ఉత్సవాలు మరియు సారీస్ అఫ్ ఇండియా మేళ....





**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో నవరాత్రి బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు, సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కథక్ మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి అర్చన మిశ్రా శిష్య బృందం కథక్ నృత్యం లో గణేశా వందన, గురు వందన, కృష్ణ వందన, తీన్తాల్, రాస్ రచట, తరణ, సర్గం, చతురంగ్ అంశాలను స్వాతి, జాహ్నవి, సంచి, నిహారిక, మీతు, అథిర, రుచిత, ధ్రువ, ఆనందిని, శ్రీకా, సర్వాణి, ఆకాంక్ష, సంజన, లిప్సిత, సౌందర్య, మొదలైన వారు ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం లో శ్రీమతి సౌందర్య కౌశిక్ తన శిష్య బృందం చే బొమ్మ బొమ్మ త, శరణం భావ, జయ జయస్వామి, చక్కని తల్లికి, అలరులు కురియగా, జయ జయ వైష్ణవి, అయిగిరినందిని అంశాలను శ్రేష్ఠ, సుమనా, లాస్య, ప్రవర్ధ, మాన్విత, అరుచి, సహస్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సందర్శకులతో ఆడుకున్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు" అనే ప్రచారం పూర్తిగా అవాస్తవం



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21( ప్రభాత సూర్య):** బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న వ్యక్తులను "కాంగ్రెస్ నుండి చేరారు" అని చెప్పడం తప్పుడు ప్రచారం మాత్రమే. వాచ్యతండా మాజీ సర్పంచ్ దేవిలాల్ ఎప్పటి నుంచీ బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. ఇలాంటి అసత్య ప్రచారాలు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ స్పష్టం చేశారు.

## ఆలయం శిల్పా అరణ్య వెంచర్ లో ప్రకృతితో విలాస జీవనం

-సామాన్య ప్రజలకు అందుబాటులో విల్లాలు
-ఆలయం రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కోట శ్రీనివాస్ రెడ్డి





**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఆలయం శిల్పా అరణ్య వెంచర్ లో ప్రకృతితో విలాస జీవనం సాధ్యమని హైదరాబాద్ సమీపంలో సామాన్యుడికి అందుబాటులో ఆలయం రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తక్కువ ధరకే విల్లాలు అందిస్తున్నామని ఆలయం రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిన్న ఖమ్మంలో సివిఆర్ హెూటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 112 ఎకరాలు విస్తీర్ణం 447 ఫార్మ్‌హౌస్ ప్లాట్లు ప్లాట్ సైజులు కస్టమర్ల అవసరానికి తగ్గట్టుగా హైదరాబాద్ నుండి సులభ రాకపోకలు మన్నేగూడ ( చేవెళ్ల వికార్‌బాద్ హైవే) ఈకో లగ్జరీ లివింగ్ కాన్సెప్ట్ ఆర్గానిక్ ఫార్మింగ్ గ్రీన్ లివింగ్ సోలార్ రేన్ వాటర్ హార్వెస్టింగ్ వాకింగ్ సైక్లింగ్ ట్రాక్స్ కమ్యూనిటీ ఫెస్టివల్స్ ఈవెంట్స్ పచ్చని వాతావరణం నిర్మలమైన గాలి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆలయం రియాల్టీ మరో ప్రాజెక్ట్ సంగారెడ్డి సమీపంలో హైదరాబాద్ నగరం ని ఆనుకొని అతి తక్కువ ధరలో విల్లాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈనెల 28 న పలు ప్రాజెక్టులకు సంబంధించిన మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హైదరాబాదులో సొంత విల్లా కావాలంటే సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే విధంగా ఆలయం రియాల్టీ ప్రాజెక్టులలో రూపకల్పన చేశామని ఖమ్మం జిల్లా చెందిన వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయం రియాల్టీ కంపెనీ ప్రతినిధులు సీనియర్ పిఆర్వో ఎన్ గౌరీ శంకర్ సేల్స్ జనరల్ మేనేజర్ కే శివ పణి విజయ్ ప్రకాష్ యార్లగడ్డ కిరణ్ షేక్ లాల్ జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో జబర్దస్త్ ఆర్టిస్ట్ వినోద్ సందడి

-ఓ.జీ సినిమా బెనిఫిట్ షో మొదటి టికెట్ వేలం...
- రికార్డు స్థాయిలో 1.29999 లక్షలు...
-వేలంలో ఓ.జీ టికెట్ దక్కించుకున్న ఆముదాల పరమేష్

**చౌటుప్పల్.సెప్టెంబర్ 21. ప్రభాత సూర్య :** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఓజీ చిత్రం సినిమా ఈనెల విడుదలకు సిద్ధమవుతుండగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో పవన్ అభిమానులు జనసైనికులు ఆదివారం స్థానిక శ్రీనివాస్ థియేటర్లో జనసేన యూత్ అసోసియేషన్, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ నటించిన ఓ.జీ సినిమా బెనిఫిట్ షో మొదటి టికెట్‌ను వేలం వేయగా రికార్డు స్థాయిలో రూ.1.30 లక్షలు పలికింది. ఓ.జీ సినిమా మొదటి టికెట్ కోసం 100 మంది అభిమానులు పోటీపడగా చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి చెందిన పవన్ కళ్యాణ్ వీర అభిమాని అముదాల పరమేశ్ రూ.1.29999 లక్షలకు మొదటి టికెట్ ని సొంతం చేసుకొని తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జబర్దస్త్ ఆర్టిస్ట్ వినోద్ పాల్గొని సందడి చేశారు. వారి చేతుల మీదుగా టికెట్ ని పరమేష్ కు అందచేశారు. అనంతరం ఓజీ పోస్టర్ ని ఆవిష్కరించారు. అభిమానుల ఆనందోత్సాహాల నడుమ ఓజీ టికెట్ వేలం కోలాహలంగా జరిగింది. మొదటి టికెట్ అందచేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ వీరాభిమానులు ఆముదాల పరమేశ్, పర్నె శివారెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా జబర్దస్త్ నటుడు వినోద్ మాట్లాడుతూ... ఏపీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా మొదటి బెనిఫిట్ షో టికెట్ను దక్కించుకున్న ఆముదాల పరమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, జన సైనికులు పర్నె శివారెడ్డి ,తోర్పునూరి లింగస్వామి, నంద కిశోర్, మర్ల శ్రీశైలం, రెహాన్, ఖాసీం, సంజయ్,శివరాం, మామిడి శివ,సుల్తాన్ రాజు, లోకేశ్, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులను అందజేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాత సూర్య) :** శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలాజీ ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం వారి కార్యాలయానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు నూతన హెల్త్ (ఆరోగ్య భద్రత) కార్డ్స్ ను ఆయన చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసి కార్మికులకు వ్యక్తి గత భద్రత, తగిన జాగ్రత్తలు తీసుకుంటు భవనాలు నిర్మించాలని సూచనలు చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ భవాని శ్రమ శక్తి భవన నిర్మాణం అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక అధ్యక్షుడు బాలాజీ, వ్యవస్థాపక అధ్యక్షుడు నాగప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీను, డాకురి అక్కిరెడ్డి, మల్లేష్,గడ్డం సునీల్, నరసింహ, బుల్లెట్ రాజు, ఆగం రెడ్డి, చంద్రయ్య, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

-బీజేపీ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్



**చౌటుప్పల్.సెప్టెంబర్ 21. ప్రభాత సూర్య:** స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు భాజపా మండల అధ్యక్షుడు కైరం కొండ అశోక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కైరంకొండ అశోక్ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, అమృత, దశరథ, యాస అశోక్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, గోశిక పురుషోత్తం,వనం ధనుంజయ,గుర్రం రవీందర్, కంచర్ల వెంకట్ రెడ్డి, కలుగు శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్రనికి అహర్నిశలు పోరాడిన బాపూజీకి ఘన నివాళులు



**గండిపేట :** సూర్య ప్రతినిధి రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవన ఋషి కాలనీలో శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. సంఘం ప్రతిన్యిధులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాపోలు సత్తయ్య, కాశీగారి యాదగిరిలు మాట్లాడుతూ బాపూజీ తెలంగాణ కోసం జీవితాంతం పోరాడారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనలో ఆయన చూపిన త్యాగం, ధైర్యం, క్రమ శిక్షణ ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, దొంత రాజు, యంజాల మహేష్‌రాజ్, కోట శ్యాం, గంజీ రాజు, ఇప్పలపల్లి చిరంజీవి, బిర్రు రాధాకష్ణ, సిద్ధిరాల రాజ్‌కుమార్, వాడిగాచర్ల మల్లేష్, ఏర్వ మహేష్, దసపతి భిక్షపతి, శ్రీనివాస్, బండారి యాదయ్య, సిరిసిల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొలహాలంగా బతుకమ్మ వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 21:(ప్రభాత సూర్య)** సంస్థాన్ నారాయపూర్ మండలం పుట్టపాక గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ మార్కొండేయ దేవస్థానంలో ఎంగిలి పూల బతుకమ్మ ఘనంగా నిర్వహించరు, ఈ సందర్భంగా ఆడపడుచులు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ,తీరొక్క పూలతో బతుకమ్మ ను తీర్చిదిద్ది,ఇంటిల్లిపతి సంబరంగా జరుపుకునే పకృతి పండుగ, ఇది రకరకాల పువ్వులతో ఈ తొమ్మిది రోజుల పాటు ముస్తాబాయ్యే బతుకమ్మ, సాక్షాత్తు అమ్మవారి స్వరూపమే అని అన్నారు, ఈ కార్యక్రమం లో ఊర్లో ఆడపడుచులు, పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ




**నల్గొండ సెప్టెంబర్ 21 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణ ఆర్టీసీ కాలనీలో శ్రీకృష్ణ దేవాలయంలో ఆదివారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు ఉపాధ్యక్షులు బొబ్బల స్వామినాథ్ కార్యదర్శులు సత్తయ్య గౌడ్ రజిని, లక్ష్మి, వాణి, తదితరులు పాల్గొన్నారు

## మార్కండేయనగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**గండిపేట్:** సూర్యా ప్రతినిధి తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మార్కండేయనగర్ కాలనీ మహిళలు పేర్కొంటున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ కాలనీలో ఎంగిలి బతుకమ్మ సంబరాలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. వాడవాడలో బతుకమ్మ పండుగ సంబరాలు మహిళలు సంతోషంగా జరుపుకున్నారు. తీరోక్క పూలతో బతుకమ్మను చేసి నా బతుకమ్మ నీవేనమ్మా అంటూ ఆటలాడుతూ పాటలు పాడుతూ మహిళలు సంబరాలు చేసుకున్నారు. ఏడాదికి ఒకసారి వచ్చే ఈ బతుకమ్మ పండగను మేము మరువలేమని మహిళలంతా ఒక చోట ఐక్యమై ఆటలతో పాటలతో బతుకమ్మ ఆటలాడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో పగిడిమర్రి ఉమాదేవి, పాపిశెట్టి నిర్మల, పిస్కె వాణి, ప్రసన్నా రెడ్డి, అపర్ణ, సురేఖ, పగిడిమర్రి విజయ, బాబిత,గద్దె పద్మ,అవ్వరి సావిత్రి, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జక్కలవారిగూడెం లో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు




**మునుగోడు సెప్టెంబర్ 21:(ప్రభాత సూర్య )** మునుగోడు మండల జక్కల వారి గ్రామంలోని ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీ ప్రాంగణం పూల పరిమళాలతో, సాంప్రదాయ కీర్తనలతో సందడిగా మారింది. మహిళలు రంగురంగుల చీరలు ధరించి, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఉంచి, గుండ్రంగా తిరుగుతూ పాటలతో ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో రావుల.నాగలక్ష్మి శ్రీను జక్కల.పద్మ శ్రీను కర్నాటి. లక్ష్మి జక్కల.లక్కీ.దోటి. శ్రావణి. జక్కల. శిరీష. జక్కల. నక్షత్ర. దోటి. సత్తమ్మ. తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

పుప్పాల పుష్పనీల ఆధ్వర్యంలో ఘనంగా
బతుకమ్మ వేడుక సంబరాలు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాత సూర్య) :**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని పుప్పాల పుష్పనీల అన్నారు. ఆదివారం సిద్దిపేట నియోజకవర్గం, నర్మెట్ట గ్రామం మున్నూరు కాపు సంఘంలో పుప్పాల పుష్పనీల ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పుప్పాల పుష్పనీల మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటనాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం పద్మ , ఖాతా లక్ష్మీ, పుప్పాల రజిత, ఆకుల భారతి, పత్యం రాణి,పుప్పాల స్వరూప, రామ రెడ్డి, గండ్లా పద్మ అన్నపూర్ణ, జ్యోతి, మన్నెవ్వ,రేఖ తదితరులు పాల్గొన్నారు.




# ఎంగిలిపువ్వు బతుకమ్మ

**నల్గొండ సెప్టెంబర్ 21 ప్రభాత సూర్య** మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న ఎంగిలిపువ్వు బతుకమ్మను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మహిళా నాయకులు, మహిళలు యువతులు బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తంగేడు జిల్లేడు బంతి చామంతి గడ్డి పువ్వు తదితర తిరొక్క పూలతో రీతైన తీరులో బతకమ్మలను చూడ ముచ్చటగా పేర్చి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా.. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడి కోలాటాలు వేశారు. అత్యంత ఉత్సాహపూరిత వాతావరణం లో జరిగిన ఈ బతుకమ్మ వేడుకలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా కంచర్ల రమాదేవి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బతుకమ్మ అని.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలలో బతుకమ్మకు అత్యంత ప్రాముఖ్యత ఉందని.. ముఖ్యంగా మహిళలు ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ రూపంలో గౌరమ్మను అతి భక్తిశ్రద్ధలతో పూజిస్తారని.. అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాముఖ్యత కల్పించి నాటి కెసిఆర్ గారి ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా మన బతుకమ్మకు గుర్తింపు తెచ్చిందని అన్నారు. ఈ వేడుకల్లో.. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, సింగం లక్ష్మి, యాట జయప్రద రెడ్డి, కేతిరెడ్డి కవిత, శ్రీపాద జ్యోతి,తిప్పర్తి నల్లగొండ మహిళా అధ్యక్షులు కోంద్రస్వరూప, కొప్పోలు విమలమ్మ.. రావుల రేణుక శ్రీనివాసరెడ్డి కున్ రెడ్డి సరోజ, కాసం శోభారాణి శేఖర్, కంచర్ల విజయరెడ్డి, ఝాన్సీ, గాదె లక్ష్మి కంచర్ల వినోద, చంద్రకళ, నవనీత, బండ అరుణ, రీతిరాణి, ఊట్కూర్ కుసుమ కుమారి, కిష్టపల్లి సరస్వతి అపత్ రెడ్డి విజయ దేప విమల రేగట్ట మంజుల, కొండి లక్ష్మి సంధ్య వజ్రమ్మ తదితరులు.. సయ్యద్ జాఫర్ ,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి తదితతదితర నాయకులు పాల్గొన్నారు




## మొదలైన బతుకమ్మ జాతర,తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ నీ అంగరంగ వైభవంగా జరుపుకున్న ఆడపడుచులు





పుట్టపాక లో అంబరాన్నంటిన ఎంగిలి పూల బతుకమ్మ

**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 21 (ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయపురం మండలం పుట్టపాక గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ నీ ఊర్లో ఆడపడుచులు అందరు కలిసి ఎంతో వైభావంగా నిర్వహించారు, ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ 'బతుకమ్మ'. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకుంటారు, బతుకమ్మ పండుగను రాష్ట్రంలో భాద్రపదమాస అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు, ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు, నేటి నుంచి ఎంగిలిపువ్వూతో బతుకమ్మ ప్రారంభమవుతుంది,"రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు,బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు, ఎంగిలి పూల బతుకమ్మ: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది, తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు, నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు,""బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది, గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు,ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు,ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ,తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది,నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి, వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు, వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడారు, ఈ కార్యక్రమంలో ఊర్లో ప్రజలు, ఆడపడుచులు అందరు పాల్గొన్నారు.

# పౌరులకు 'డబుల్ బొనాంజా'

**న్యూఢిల్లీ**

తదుపరి తరం వస్తు సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలతో దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగం పుంజుకోనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. 'ఆత్మనిర్భర్ భారత్' సాధన దిశగా ఇది అతిపెద్ద, కీలకమైన అడుగు అని అభివర్ణించారు. దేశ సౌభాగ్యం కోసం స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచే అమల్లోకి రాబోతున్నాయని, నిత్యావసరాల ధరలు తగ్గుతాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. నవరాత్రులను పురస్కరించుకొని ప్రధాని మోదీ ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'స్వదేశీ' ఉద్యమం దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తిని ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించుకుంటే దేశ ఆర్థిక ప్రగతికి నూతన బలం చేకూరుతుందని వెల్లడించారు. దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి దుకాణాన్నీ స్వదేశీ వస్తువులతో అలంకరించాలని పిలుపునిచ్చారు. రూ.12 లక్షల దాకా ఆదాయంపై ఇప్పటికే పన్ను మినహాయింపు ఇచ్చామని, ఇప్పుడు జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చామని, ఈ రెండూ దేశ పౌరులకు 'డబుల్ బోనాంజా' అని స్పష్టంచేశారు. దీనివల్ల ఖర్చులు తగ్గి, డబ్బులు ఆదా చేయడం పెరుగుతుందని, తద్వారా ప్రజలు వారి కలలు నిజం చేసుకోవడానికి అవకాశం దక్కుతుందని వ్యాఖ్యానించారు. రెండు కీలక నిర్ణయాల వల్ల ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతాయని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..

**నాగరిక్ దేవో భవ**

"మన దేశం స్వావలంబన సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి. తయారీ రంగాన్ని మరింతగా ప్రోత్సహించాలి. ప్రజలు 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు విస్తృతంగా ఉపయోగించాలి. స్వదేశీ ఉత్పతుల కొనుగోలు, విక్రయం మన ధ్యేయం కావాలి. మన దేశంలో తయారైన వస్తువులు, సరుకులే వాడుకుంటున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకోవాలి. అప్పుడు మన దేశం ప్రగతి పథంలో పరుగులు తీస్తుంది. నాగరిక్ దేవో భవ(ప్రజలే దేవుళ్లు) అనేదే మా విధానం. ప్రజలకు మేలు చేయాలన్న తలంపుతోనే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. ఈ నిర్ణయంతో కీలకమైన నిత్యావసర వస్తువులు, సేవల ధరలు తగ్గుతాయి. నిర్మాణం, ఆరోగ్య రంగంలోనూ ఖర్చులు తగ్గిపోతాయి. సోమవారం నుంచి 'జీఎస్టీ సేవింగ్స్ ఫెస్టివల్' ప్రారంభం కానుంది. ప్రతి కుటుంబానికీ సంతోషం తీసుకొస్తుంది. ఆత్మనిర్భర్ భారత్ కోసం ఈ నవరాత్రుల్లో తొలి రోజు దేశం కీలకమైన అడుగు వేయబోతోంది. మీకు ఇష్టమైన వస్తువులు తక్కువ ధరకే కొనుక్కోవచ్చు. పేదలు, మధ్య తరగతి, యువత, రైతులు, మహిళలు, వ్యాపారులు, దుకాణదారులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతారు. దేశంలో సులభతర వాణిజ్యం ఊపందుకుంటుంది. భారీగా పెట్టుబడులు వస్తాయి" అని మోదీ చెప్పారు.

**బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు..**

"2017లో జీఎస్టీ సంస్కరణలు ఆరంభించాం. చరిత్ర లిఖించడానికి అప్పుడే అడుగు పడింది. ఒకే దేశం%–%ఒకే పన్ను అనే స్వప్నాన్ని జీఎస్టీ నిజం చేసింది. గతంలో రకరకాల పన్నులు, సుంకాల వల్ల వ్యాపారులకు, వినియోగదారులకు ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవి. పన్నుల భారాన్ని వ్యాపారులు జనంపైనే వేసేవారు. జీఎస్టీతో ఆ కష్టాలకు చరమగీతం పాడేశాం. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఓ విదేశీ పత్రికలో వార్త చదివా. బెంగళూరు నుంచి 570 కిలోమీటర్ల దూరంలోని హైదరాబాద్‌కు సరుకులు చేరవేయడం ఓ కంపెనీకి పెద్ద సవాలుగా మారిందని అందులో రాశారు. పలు రకాల పన్నులు చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. దానికి బదులు తొలుత యూరప్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు చేర్చడమే సులభమని ప్రస్తావించారు. అందుకే పన్నులపరంగా అవరోధాలు తొలగించాలని నిర్ణయించాం. అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో చర్చించి, జీఎస్టీని తీసుకొచ్చాం" అని ప్రధాన మంత్రి 'మోదీ వివరించారు.

**ఇకనుంచి 5, 18% శ్లాబ్‌లే..**

'సంస్కరణలతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) సైతం ప్రయోజనం పొందుతాయి. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు పూర్వ వైభవం తీసుకురావాలని ఎంఎస్ఎంఈలను కోరుతున్నా. స్వావలంబన భారత్ నిర్మాణంలో ఎంఎస్ఎంఈలదే కీలక పాత్ర. సాధ్యమైనంత ఎక్కువగా మన దేశంలోనే వస్తువులు ఉత్పత్తి చేయాలి. మనం ఉపయోగించుకుంటున్న వస్తువు ఎక్కడ తయారైందో ప్రజలు తెలుసుకోవాలి. నిత్యం వాడుతున్న దువ్వెన ఎక్కడ తయారు చేశారో కూడా చాలామందికి తెలియదు. విదేశీ వస్తువులకు ప్రాధాన్యం వేయడం సరైంది కాదు. ఇకపై స్వదేశీ ఉత్పత్తులకే పెద్దపీట వేద్దాం. తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రయోజనం ప్రజలకు దక్కేలా పరిశ్రమ వర్గాలు చొరవ చూపుతుండడం సంతోషంగా ఉంది. ఇకనుంచి 5 శాతం, 18 శాతం ట్యాక్స్ శ్లాబ్‌లే ఉంటాయి. గతంలో 12 శాతం పన్ను శ్లాబ్‌లో ఉన్న 99 శాతం వస్తువులను 5 శాతం పన్ను శ్లాబ్‌లోకి తీసుకొచ్చాం. ఫలితంగా వాటి ధరలు గణనీయంగా తగ్గిపోతాయి' అని మోదీ అన్నారు.

# కొత్త వారికే వీసా వార్షిక రుసుము

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1 బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఆ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో వైట్‌హౌస్ కీలక ప్రకటన చేసింది. నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇప్పటికే హెచ్1–బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్‌ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆ మార్గ దర్శకాల ప్రకారం.. హెచ్ 1 బీ వీసా పొందిన ఈ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చింది.

మినహాయింపులు:

అమెరికా పౌరుల జీవిత భాగస్వాములు, పిల్లలు

అమెరికాలో స్థిర నివాసం ఉన్న వ్యక్తులు

వ్యవసాయం, మాంసం ప్రాసెసింగ్, ప్యాకింగ్ హౌసులు, రవాణా వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు మినహాయింపు

ఆరోగ్య సంరక్షణ రంగంలోకి వచ్చే ముఖ్యమైన విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు మినహాయింపు ఉంటుంది.

ఈ నిబంధనలు అమెరికాకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న కొత్త వీసా దారులకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే దాఖలైన కానీ ఇంకా వీసా పొందని ధరఖాస్తు దారులకు మాత్రమే వర్తిస్తుంది.

ఏమిటీ హెచ్–1బీ వీసా?

విదేశీ నిపుణులను అమెరికాలోని కంపెనీలు ఉద్యోగాల్లో నియమించుకోవడానికి వీలుగా 1990వ దశకంలో అమెరికా ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ చట్టం ద్వారా హెచ్%–%1బీ వీసాలను ప్రవేశపెట్టింది. ఈ వీసాలతో లక్షలాది మంది విదేశీయులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించారు. ఇక్కడే స్థిరపడ్డారు. క్రమంగా పౌరసత్వం కూడా పొందారు. హెచ్%–%1బీ వీసా దరఖాస్తు ఫీజు ప్రస్తుతం 2 వేల డాలర్ల నుంచి 5 వేల డాలర్ల (రూ.1.76 లక్షలు%–% రూ.4.40 లక్షలు) దాకా ఉంది. తొలుత మూడేళ్ల కాలానికి హెచ్%–%1బీ వీసా జారీ చేస్తారు. అవసరాన్ని బట్టి మరో మూడేళ్లు పొడిగిస్తారు. ఈ వీసాలతో అత్యధికంగా ప్రయోజనం పొందుతున్నది భారత నిపుణులే. ఆ తర్వాత చైనా నిపుణులు ఉంటున్నారు. భారత్‌లో ఇంజనీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థుల కల హెచ్–1బీ వీసా అంటే అతిశయోక్తి కాదు. దీని గురించి తెలియనివాళ్లు దాదాపు ఉండరు. సాధారణంగా హెచ్–1బీ వీసా దరఖాస్తు ఫీజుతోపాటు ఇతర రుసుములను కంపెనీలే భరిస్తాయి. ఇకపై దీనికోసం ఏటా ఒక్కో విదేశీ ఉద్యోగిపై రూ.88 లక్షలకుపైగా చెల్లించాల్సి రావడం అమెరికా సంస్థలకు పెనుభారమే. అది పరోక్షంగా విదేశీ ఉద్యోగులకు.. ముఖ్యంగా భారతీయులకు నష్టం చేకూర్చనుంది. కంపెనీల అవసరాలు తీర్చేలా అత్యధిక ప్రతిభాపాటవాలు ఉంటే తప్ప హెచ్%–%1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం పొందడం దుర్లభమేనని అంటున్నారు.

## దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్..

**న్యూఢిల్లీ**

బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టేందుకు ఎన్నికల కమిషన్ సమాయత్తమవుతోంది. ఇందుకోసం సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్నద్ధం కావాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఈసీ ఆదేశాలిచ్చింది. ఓటర్ లిస్ట్ క్లీనప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్–నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్లు సంకేతాలిచ్చింది. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో న్యూఢిల్లీలో ఈసీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాబోయే 10–15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని ఈసీ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఆదేశాలిచ్చారు. లాంఛనంగా సెప్టెంబర్ 30వ తేదీని చివరితేదీగా నిర్ణయించారు. చివరిసారిగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసీ ఆదేశాలిచ్చింది. గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరిసారిగా 2008లో ఎస్ఐఆర్ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్ఐఆర్ 2002–2004 మధ్య జరిగింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించనున్నట్లు ఈసీ ఇటీవల ప్రకటించింది. 2026లో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. పుట్టినస్థలం రికార్డులను పరిశీలించి అక్రమ విదేశీ వలసదారులను జాబితా నుంచి తప్పించడం ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

**చెన్నై:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ) పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా, నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె వాంగ్మూలాల ఆధారంగా టీ కెన్నిస్టన్ ఫెర్నాండో, కే బాస్కరన్ సహా మరో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించారు. డెన్మార్క్‌లో స్థిరపడిన శ్రీలంక తమిళుడు, మాజీ ఎల్టీటీఈ కార్యకర్త ఉమాకాంతన్‌తో శ్రీలంక మహిళకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఉమాకాంతన్ సూచనల మేరకు పనిచేస్తున్న ఫ్రాన్సిస్కా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లోని నిష్క్రియాత్మక ఖాతా నుంచి రూ.42 కోట్లకు పైగా మళ్లించేందుకు ప్రయత్నించినట్లు ఎన్ఐఏ ఆరోపించింది. ఈ కుట్రలో భాగంగా సహచరులకు విదేశీ చెల్లింపులు ఆమె జరిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, 2021 అక్టోబర్‌లో అరెస్ట్ అయినప్పటి నుంచి పుళల్ సెంట్రల్ జైలులో మేరీ ఫ్రాన్సిస్కా ఉన్నది. ఎల్టీటీఈ పునరుద్ధరణ కోసం మనీలాండరింగ్‌కు ఆమె పాల్పడినట్లు ఈడీ ఆరోపించింది. దీంతో జైలు ఆవరణలో రెండు రోజుల పాటు ఆమెను ప్రశ్నించేందుకు కోర్టు అనుమతిని ఈడీ కోరింది. దీనికి అంగీకరించిన కోర్టు 'విచిత్రమైన కేసు'గా అభివర్ణించింది. ఫ్రాన్సిస్కా విచారణ కోసం ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇతర అవసరమైన పరికరాలను ఈడీ అధికారులు జైలులోకి తీసుకెళ్లడానికి కోర్టు అనుమతించింది.

## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు

**కొచ్చి :** కేరళలోని కొచ్చి వాటర్ మెట్రో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లిందని సంబంధిత అధికారులు ఆదివారం తెలిపారు. ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు. శనివారం మధ్యాహ్నం ఫోర్ట్ కొచ్చికి ప్రయాణించేందుకు హైకోర్టు టెర్మినల్‌లో నైనా టిక్కెట్ కొనుగోలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కొచ్చి మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ లోక్‌నాథ్ బెహెరా నైనాకు ఒక బహుమతినిచ్చారు. పరిమిత సంఖ్యలో, రూట్లలో నడుస్తున్నప్పటికీ, వాటర్ మెట్రో సౌకర్యవంతమైన , అధిక నాణ్యత ప్రయాణ అనుభవాన్ని అందించడం కారణంగా ఈ విజయం సాధ్యమైందని బెహెరా పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం ఏప్రిల్ 2023, ఏప్రిల్ 25న ప్రారంభించిన కొచ్చి వాటర్ మెట్రో స్థానికులతో పాటు పర్యాటకులలో ప్రజాదరణ పొందింది.

# మిడిల్ క్లాస్‌కు మెలోడీ!

-మొదటిపేజీ తరువాయి

పన్నురేట్లుండాలని మొదట లకిత్యంచినా సాధ్యం కాలేదు. తాజా సవరణలతో అది సాధ్యమై జీఎస్టీ శ్లాబ్‌లు 3కు తగ్గాయి. తక్కువ శ్లాబ్‌లుంటే పాలన, ధరల నిర్ణయం, బిల్లింగ్ సులువవుతుంది. పన్ను అధికారులపైనా భారం తగ్గుతుంది. జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాల్లో అత్యంత ప్రధానమైనది.. 12 శాతం, 28 శాతం పన్ను రేట్లను పూర్తిగా తొలగించటం. కొన్ని విలాస, అనారోగ్య (సిన్) వస్తువుల కోసం 40 శాతం పన్ను రేటును చేర్చటం. వాస్తవంగా చూస్తే చాలావరకూ ఆహార పదార్థాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ 5% పరిధిలోకి వచ్చాయి. కొన్నింటిపై పన్నే లేకుండా చేశారు. గతంలో వీటిపై 12, 28 శాతం పన్ను రేట్లుండేవి. ఇది అత్యధికులకు ఊరటే. ఇక కొన్ని విలాస వస్తువులు, కూల్‌డ్రింక్స్, టొబాకో ఉత్పత్తులు, పాన్ మసాలా వంటివి మాత్రం 28 శాతం పన్ను పరిధిలో ఉండగా ఇపుడు 40 శాతం శ్లాబ్‌లోకి వెళ్లాయి.

**తగ్గింపు ప్రయోజనాలు ఎక్కువే...**

ముఖ్యంగా ప్రాణాధార ఔషధాలపై పన్ను భారం తొలగిపోనుంది. మరెన్నో ఔషధాలు, వైద్య పరికరాలు, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులైన టూత్‌బ్రష్, టూత్‌పేస్ట్, సబ్బులు, షాంపూలు, హెయిర్ ఆయిల్, టాల్కమ్ పౌడర్, షేవింగ్ క్రీమ్‌తో పాటు నెయ్యి, పన్నీరు, బటర్, నమ్కీన్, కెచప్, డ్రై ఫ్రూట్స్, కాఫీ దగ్గర్నుంచి.. పెద్ద సైజు టీవీలు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, కార్ల వరకు మొత్తం 375 ఉత్పత్తుల ధరలు గతంతో పోల్చితే తగ్గనున్నాయి. ఈ తగ్గింపు వల్ల జనం చేతుల్లో మరికొంత డబ్బు మిగులుతుంది కనక ఇది సేవింగ్స్‌లోకి, స్టాక్ మార్కెట్లోకి మళ్లే అవకాశం ఉందనేది ప్రభుత్వం అంచనా. అంతిమంగా ఇది ఆర్థిక వృద్ధికి దారితీయాలనేది లక్ష్యం. అయితే అదే తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు తగ్గిపోకూడదు కనక విలాస, అనారోగ్య వస్తువులపై ఏకంగా పన్ను శాతం 40కి పెంచారు.

**ధర పెరిగే వస్తువులివీ..**

బీడీ మినహా సిగరెట్లు, సిగార్లు, గుట్కా, పాన్ మసాలా, నికొటిన్ ఉత్పత్తులు గతంలో ఉన్న 28 శాతం నుంచి 40 శాతానికి చేరాయి. అయితే ఈ పెంపు ప్రస్తుతానికి అమల్లోకి రాదు. బీడీలపై పన్నును మాత్రం 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. బిహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో సిగరెట్లు తాగేవారికన్నా బీడీలు కాల్చేవారు దాదాపు మూడురెట్లు ఎక్కువనేది గమనార్హం.

కార్బొనేటెడ్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్, కెఫైన్ ఆధారిత పానీయాలను 28 నుంచి 40 శాతంలోకి చేర్చారు.

? లాటరీ టికెట్లు, కేసినో సేవలు, ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారాలపై పన్ను రేటు 40 శాతంగా నిర్ణయించారు. 1,500 సీసీకన్నా ఎక్కువ సామర్థ్యం ఉన్న ఎస్‌యూవీలు, హై%–%ఎండ్ కార్లపై ఇకపై 40 శాతం జీఎస్టీ అమలవుతుంది. ఫ్యాట్స్, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ఫాస్ట్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ స్నాక్స్ కూడా ఇకపై 40 శాతం శ్లాబ్‌లోకి వస్తాయి.

**మధ్యతరగతిపై ప్రభావమెంత?**

మధ్య తరగతి ప్రజలకు ఈ సవరణల్లో ఎక్కువ లాభం తెచ్చేవి ఏవైనా ఉన్నాయంటే అవి కిరాణా సరుకులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులే. చాలా వస్తువులు 18, 12 శాతాల నుంచి 5 శాతం పరిధిలోకి రావటమే ఇందుకు కారణం. ఇక ఔషధాలు, బీమా రూపేణా కలిసొచ్చేది ఎక్కువే. అందుకే ప్రతినెలా కొంత కచ్చితంగా ఆదా అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. పట్టణ మధ్య తరగతి కుటుంబాల్లో ఈ నెలవారీ ఆదా మందులను కూడా పరిగణనలోకి తీసుకుంటే రూ.1700 నుంచి రూ.2200 వరకూ ఉండవచ్చనేది నిపుణుల అంచనా. పైపెచ్చు ఈ జీఎస్టీ సవరణల్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అందుకే ఏ వస్తువుపై ఎంత తగ్గిందనేది ప్రతి తయారీదారూ కచ్చితంగా ప్రకటించాలనే నియమాన్ని పెట్టింది. ఈ మేరకు తయారీదారులు రకరకాల ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వం కూడా విస్తృత ప్రచారం కల్పిస్తోంది. పైపెచ్చు ఉత్పత్తిదారులు తగ్గించినా రిటైల్ అమ్మకందారులు తగ్గించకపోతే పన్ను తగ్గింపు ప్రయోజనం జనానికి చేరదు కనక ఈ అమలు తీరును 6 నెలల పాటు నిశితంగా పర్యవేక్షించనుంది కూడా.

**ఏవి చౌకగా లభిస్తాయంటే..**




వెన్న, నెయ్యి, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, యూహెచ్‌టీ మిల్క్ వంటివి గతంలో 12, 5 శాతాల్లో ఉండగా ఇపుడు 5, సున్నా శాతాల్లోకి వచ్చాయి. బిస్కెట్లు, కేక్‌లు, పాస్తా, ఓట్స్, కార్న్‌ఫ్లేక్స్ వంటి బ్రేక్‌ఫాస్ట్ సిరెల్స్, చీజ్ పఫ్‌లు, పలు రకాల కన్ఫెక్షనరీ ఉత్పత్తులు గతంలో ఉన్న 18 నుంచి 5 శాతానికి దిగివస్తాయి. వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులైన షాంపూలు, తల నూనె, టూత్‌పేస్ట్, సబ్బులు చాలావరకూ గతంలో 18 శాతంలో ఉండగా ఇపుడు 5 శాతం పరిధిలోకి వచ్చాయి. ఆహార దినుసులతో పాటు శీతల పానీయాల పరిధిలోకి రాని జ్యూస్‌లు, మొక్కల ఆధారిత మిల్క్ డ్రింక్‌లు, పలురకాల డ్రైఫ్రూట్స్ గతంలో 12, 28 శాతాల్లో ఉండగా ఇపుడు 5 శాతానికి వచ్చాయి. చిన్న, మిడ్‌సైజ్ కార్లపై గతంలో ఉన్న 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించారు. వాహనాల ధర ఎక్కువ కనక ఈ పన్ను తగ్గింపు ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే దాదాపు అన్ని కంపెనీలూ జీఎస్టీ సవరణకు అనుగుణంగా తమ ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి.

32 అంగుళాలకు మించి ఉన్న టీవీలపై ఇప్పటి వరకు ఉన్న 28 శాతం జీఎస్టీ కాస్తా 18 శాతం కిందకు వచ్చింది. దీంతో వాటి మోడళ్ల ఆధారంగా రూ.2,500 నుంచి రూ.85,000 వరకు ధరలు తగ్గాయి. ప్రముఖ కంపెనీలు సోనీ, ఎల్‌జీ, ప్యానాసోనిక్ ఇప్పటికే కొత్త ధరలను ప్రకటించాయి. ఏసీలు, కొన్ని రకాల వాషింగ్ మెషీన్లపైనా జీఎస్టీ 28% నుంచి 18 శాతానికి తగ్గింది. నిర్మాణంలోకి వినియోగించే సిమెంట్, ఇతర బిల్డింగ్ మెటీరియల్స్‌పైనా జీఎస్టీ తగ్గించడమనేది ఇళ్ల మార్కెట్‌కు అనుకూలించనుంది.

**ముందు వరుసలో కార్ల కంపెనీలు...**

మారుతి సుజుకీలో ప్రారంభ శ్రేణి కార్లు అయిన ఎస్‌ప్రెస్సోపై రూ.1,29,600, ఆల్టో కే10పై రూ.1,07,600 వరకు ధర తగ్గింది. గ్రాంట్ విటారాపై రూ.1.07 లక్షలు, ఎక్స్‌ఎల్ 6పై రూ.52,000, ఎర్టిగాపై రూ.46,400 వరకు ధర తగ్గిస్తున్నట్టు కంపెనీ ప్రకటించింది. ఇతర అన్ని మోడళ్లపైనా ధరలు తగ్గాయి. టాటా మోటార్స్ తన పంచ్ ఎస్‌యూవీపై రూ. 85,000, నెక్సాన్‌పై రూ.1.55 లక్షల వరకు ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కర్వ్‌పై రూ.65,000, హ్యారియ ర్, సఫారీ ధరలు రూ.1.45 లక్షల వరకు తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా తన మోడళ్ల ధరలను గరిష్ఠంగా రూ.1.56 లక్షల వరకు తగ్గించింది. ఇందులో పాపులర్ మోడల్ బొలెరో ధర రూ.1.27 లక్షలు తగ్గింది. థార్ డీజిల్ వేరియంట్లపై రూ.1.35 లక్షల వరకు తగ్గింది. కియా కార్ల ధరలు రూ.4.48 లక్షల వరకు చౌక అవుతున్నాయి. మెర్సెడెస్ బెంజ్ తన విలాస కార్లు ఏ%–%క్లాస్‌పై రూ.2 లక్షల వరకు, ఎస్%–%క్లాస్‌పై రూ.10 లక్షల వరకు ధరలు తగ్గించింది. బీఎండబ్ల్యూ కార్ల ధరలు రూ.13.6 లక్షల మేర తగ్గాయి. జాగ్వార్ ల్యాండ్ రోవర్ వాహన ధరలు రూ.4.5%–%30.4 లక్షల మధ్య తగ్గాయి. హీరో మోటోకార్ప్ బైక్‌లు, స్కూటర్ల ధరలు రూ.15,743 వర కు, హొండా మోటార్ సైకిల్ వాహన ధరలు 350 సీసీలోపు ఉన్న వాటిపై రూ.18,800 వరకు తగ్గాయి.

**వీటిపై ఇక నో జీఎస్టీ**

జీవిత బీమా, ఆరోగ్య బీమాపై ఇప్పటి వరకు 18 శాతం జీఎస్టీ అమల్లో ఉండగా, పూర్తి మినహాయింపు ఇచ్చారు. దీంతో ఈ మేరకు పాలసీ ప్రీమియం ధరలు తగ్గుతాయి. జీవిత బీమా పాలసీల్లోనూ ఎన్నో రకాలున్నాయి. వీటిపై భిన్నమైన జీఎస్టీ అమలవుతోంది. టర్మ్ ఇన్సూరెన్స్‌పై 18 శాతం... ఎండోమెంట్ ప్లాన్లపై మొదటి ఏడాది 4.5 శాతం.. రెండో ఏడాది నుంచి 2.25 శాతం చొప్పున కాల వ్యవధి ముగిసే వరకు ప్రీమియంపై జీఎస్టీ చెల్లించాల్సి వచ్చేది. సింగిల్ ప్రీమియం పాలసీలపై 1.8 శాతం, యులిప్ ప్లాన్లపై (పెట్టుబడి భాగం కాకుండా, బీమా రక్షణ చార్జీలపైనే) 18 శాతం అమల్లో ఉంది. వీటన్నింటిపై జీఎస్టీ మినహాయింపు ఇచ్చారు. ఇకపై ఈ మేరకు ప్రీమియం భారం తగ్గుతుంది. కేన్సర్, జన్యు సంబంధిత, అరుదైన వ్యాధులు, గుండె జబ్బులకు వినియోగించే 33 ఔషధాలను జీఎస్టీ నుంచి మినహాయించారు. వీటికి తోడు 12 శాతం పరిధిలో ఉన్న పలు ఔషధాలను 5 శాతం శ్లాబుకు మార్చడంతో ఈ మేరకు ఉపశమనం లభించనుంది. గ్లూకో మీటర్లు, డయాగ్నోస్టిక్స్ కిట్లు కూడా 5 శాతం కిందకు మారాయి. ఈ మేరకు ఎంఆర్‌పీలను సవరించాలని, లేదంటే పాత ఎంఆర్‌పీ రేట్లపై తగ్గించి విక్రయించాలని (సెప్టెంబర్ 22 నుంచి) ఔషధ కంపెనీలను ప్రభుత్వం ఆదేశించింది.

# చిత్తూచిత్తూల బొమ్మ.. శివునీ ముద్దులగుమ్మ

-మొదటిపేజీ తరువాయి

అట్టహాసంగా శ్రీకారం చుట్టింది. పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఊరిలో, ప్రతి వీధిలో పండగ శోభ సంతరించుకోగా.. ఎక్కడికక్కడ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వరంగల్ వేయి స్తంభాల గుడి ఆవరణలో రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ధనసరి అనసూయ(సీతక్క), కొండా సురేఖ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల, సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్ అలే ఖ్య తదితరులు పాల్గొన్నారు. వేయి స్తంభాల గుడి వద్దకు బతుకమ్మలతో వచ్చిన మంత్రులు సీతక్క, సురేఖ.. ఆ తర్వాత మహిళలతో కలిసి కాసేపు బతుకమ్మ ఆడారు. వేయి స్తంభాలు గుడి పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఇక, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతీలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో బహుజన బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. బహుజన బతుకమ్మ వ్యవస్థాపక అధ్యక్షురాలు విమలక్క ఈ వేడుకలో పాల్గొన్నారు. గ్రామంలో అమరులైన సంజీవ్, జాన్సన్, అక్తర్, కనకయ్యను వేడుకలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో గుర్తు చేసుకుని ఆమె కంటతడి పెట్టుకున్నారు. ఇక, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ



వేడుకలు ఘనంగా జరిగాయి.

**బతుకమ్మను కాదని యూరియా కోసం క్యూకట్టి**

యూరియా కోసం రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలకు నిదర్శనంగా నిలిచే ఘటన ఇది. బతుకమ్మ అంటేనే ఆడవారి పండుగ. అలాంటిది వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మహిళలు మాత్రం బతుకమ్మ పండుగను పక్కనపెట్టి మరీ యూరియా కోసం క్యూలు కట్టారు. గ్రామానికి సోమవారం ఉదయం యూరియా వస్తుందని, టోకెన్లు ఇస్తామని వ్యవసాయాధికారులు గ్రామ వాట్సాప్ గ్రూపులో ఆదివారం రాత్రి ఓ మెసేజ్ పెట్టారు. అంతే, అప్పటిదాకా బతుకమ్మ ఆడుతూ సందడిగా గడిపిన మహిళలంతా ఆటపాటలను ఎక్కడికక్కడ ఆపేసి యూరియా టోకెన్ల కోసం గ్రామంలోని ఎరువుల గోదాము వద్ద రాత్రి తొమ్మిది గంటలప్పుడు క్యూకట్టారు.

# ప్రభుత్వ భూములెన్ని?!

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ యంత్రాంగం వెలికితీస్తోంది. ప్రభుత్వానికి చెందినవి ఎన్ని ఉన్నాయి.. మిగులు ఎంత ఉందో నమోదు చేస్తోంది. పేదలకు పంపిణీ చేసిన భూములున్నాయా, అన్యాక్రాంత మయ్యాయా అనే వివరాలనూ సిబ్బంది సేకరిస్తున్నారు. రాష్ట్రంలో 2014 తరువాత నిషేధిత జాబితాను సవరించలేదు. భూదాన్, వక్ఫ్, దేవాదాయశాఖకు చెందిన భూముల్లో పెద్దఎత్తున ఆక్రమణలు చోటుచేసుకోవడం, నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు, పట్టాలు జారీ అయిన ఉదంతాలు చోటుచేసుకున్నాయి. కోర్టుల్లో పలు వ్యాజ్యాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి నిషేధిత జాబితాను రెవెన్యూశాఖ నవీకరిస్తోంది. భారత స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టం–1908 ప్రకారం నిషేధిత జాబితా(సెక్షన్–22ఏ(1))ను అమలు చేయాల్సి ఉంటుంది. ఈ జాబితాలో ప్రభుత్వం చేర్చిన భూముల రిజిస్ట్రేషన్లు, యాజమాన్య హక్కుల మార్పిడిని సంబంధిత అధికారులు అమలు చేయరు. ప్రధానంగా ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తుల పరిరక్షణకు ఈ జాబితా కీలకం.

**నమోదుకు కలెక్టర్ల ఆదేశాలు**

రెవెన్యూశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు నిషేధిత జాబితాలను నవీకరించాలని తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. సర్వే నంబరు, సబ్ డివిజన్, పట్టణం/మండలం, ఇంటి నంబరు, భూయజమాని/భూమి పొందినవారు, విస్తీర్ణం, ఏ పద్ధతిన భూమి సంక్రమించింది అనే వివరాలను ఐదు ఫార్మాట్లలో 22ఏ(1)లోని ఏ నుంచి సీ సబ్–సెక్షన్లలోని నిబంధనలను అనుసరించి నమోదు చేస్తున్నారు.

1. ప్రభుత్వం పంపిణీ చేసిన ఎసైన్డ్ భూములు, షెడ్యూల్ ప్రాంతాల్లోని భూములు, వాటిలో ఉన్న యజమానుల వివరాలు
2. ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేసినవి, వాటికి సంబంధించిన గెజిట్లు
3. వక్ఫ్, దేవాదాయశాఖ, భూదాన్‌భూములు
4. సీలింగ్ భూముల వివరాలు
5. భూసేకరణ ద్వారా ప్రభుత్వ ఖాతాలో చేరిన భూముల వివరాలు, వాటి నోటిఫికేషన్లు.

## ఈఎస్ఐ డిస్పెన్సరీలకు గ్రహణం!



హైదరాబాద్

కార్మికుల సంఖ్యకు అనుగుణంగా మరిన్ని డిస్పెన్సరీల ఏర్పాటుకు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) అన్ని రకాల అనుమతులు జారీ చేసినప్పటికీ.. రాష్ట్ర యంత్రాంగం ఉదాసీనతతో వాటి ఏర్పాటుకు గ్రహణం పట్టుకుంది. కోవిడ్%–%19 సమయంలో కొత్తగా 18 డిస్పెన్సరీలను మంచిర్యాల, ఖమ్మం, ఆదిలాబాద్, హనుమకొండ, మెదక్, రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు చేసుకోవచ్చని ఈఎస్ఐసీ స్పష్టం చేసింది. వీటి ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు ఈఎస్ఐసీ అంగీకరించింది. ఈ డిస్పెన్సరీలను ఏర్పాటు చేయడంతో పాటు నిర్వహణకు సంబంధించిన బాధ్యతలను రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (డీఐఎంఎస్)కు ఈఎస్ఐసీ అప్పగించింది. అయితే ఇది జరిగి దాదాపు ఐదేళ్లు కావస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం వీటి ఏర్పాటు విషయంలో ఎలాంటి పురోగతి లేదు.

**నిరుపయోగంగా నిధులు..**

కొత్తగా డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలంటే అందుకు సంబంధించి అనువైన భవనం అవసరం. ఆ తర్వాత డాక్టర్‌తో పాటు సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంటుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం పరిధిలోనీ ఈఐఎస్ఐసీ కేవలం ఆర్థిక సహకారం అందిస్తుండగా.. అందుకు సంబంధించిన కార్యాచరణను అమలు చేయాల్సిన బాధ్యత మాత్రం డీఐఎంఎస్‌దే. కానీ కొత్త డిస్పెన్సరీల ఏర్పాటుకు డీఐఎంఎస్ ఎలాంటి కార్యాచరణను ఇప్పటివరకు అమలు చేయలేదు. కొత్త భవనాల ఏర్పాటును గాలికి వదిలేసిందని విమర్శలు వస్తున్నాయి. దాదాపు ఐదేళ్ల నుంచి ఈఎస్ఐసీ ప్రతి సంవత్సరం బడ్జెట్ రివిజన్‌లో భాగంగా నిధులు కేటాయిస్తున్నప్పటికీ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయకపోవడంతో ఆ నిధులు వినియోగంలోకి రావడం లేదు. కొత్త డిస్పెన్సరీల ఏర్పాటుకు భవనాల లభ్యత లేదని డీఐఎంఎస్ చెబుతోంది. మరోవైపు డిస్పెన్సరీల్లో పనిచేసేందుకు తాత్కాలిక పద్ధతిలో డాక్టర్లు, ఫార్మసిస్టులతో పాటు ఇతర సిబ్బందిని నియమించుకోవాల్సి ఉండగా... ఇప్పటివరకు నియామకాలకు సంబంధించి కనీసం ప్రకటన కూడా జారీ చేయలేదు. భవనాల లభ్యత లేదనే కారణంతో కొత్తగా 18 డిస్పెన్సరీల ఏర్పాటును డీఐఎంఎస్ అటకెక్కించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 71 డిస్పెన్సరీలున్నాయి. వీటి ద్వారా 21 లక్షల మంది కార్మికుల కుటుంబాలకు వైద్య సేవలందుతున్నాయి. డిమాండ్‌కు తగినట్లు డిస్పెన్సరీల ఏర్పాటులో భాగంగా వాటి సంఖ్యను ఈఎస్ఐసీ క్రమంగా పెంచుతోంది. కాగా, రాష్ట్రానికి మంజూరైన 18 సెంటర్లను అనేక ఏళ్లుగా ఏర్పాటు చేయకపోవడంతో మరిన్ని కేంద్రాల మంజూరుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో చందాదారులకు వేగవంతంగా వైద్య సేవలు అందడం కష్టతరంగా మారింది.

# దంచికొట్టిన వాన





హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో 11.2 సెం.మీ., మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో 10.8 సెం.మీ, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో 10 సెం.మీ. వర్షపాతం నమోదైంది. నారాయణపేట, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇద్దరు మహిళలు పిడుగుపాట్లకు మృతిచెందారు. సోమవారం కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులు, పలు కాలనీలు జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపించాయి. నాచారం, హయత్‌నగర్, కాప్రా, మల్లాపూర్, గాంధీనగర్, గౌతమ్‌నగర్, మీర్జాల్‌గూడ, వెంకటగిరి ప్రాంతాల్లో రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హయత్‌నగర్ డిఫెన్స్ కాలనీలో 8.7 సెంమీ, కాప్రాలో 7, చర్లపల్లిలో 6.1, ఉప్పల్‌లో 5.9, మల్కాజిగిరిలో 5.5 సెం.మీ. వర్షం కురిసింది. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గార్ల వద్ద పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. లోలెవల్ బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నడివాడలో గాలివాన బీభత్సం సృష్టించడంతో వంద ఎకరాల్లో మొక్కజొన్న నేలవాలింది. మరో 50 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది. వరి చేలు నీట మునిగాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కోదాడ–మిర్యాలగూడ రహదారిపై నీరు నిలిచింది. నాగర్‌కర్నూల్ జిల్లా సరిహద్దులోని శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ఆదివారం 2.76 లక్షల క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా ప్రాజెక్టు పది గేట్లను తెరిచి 2,75,700 క్యూసెక్కులను కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 65,626 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వచ్చిన వరదను వచ్చినట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం ఉదయం 26 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తున్నారు.

**25న అల్పపీడనం**

ఈ నెల 25 నాటికి తూర్పు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ ఒడిసా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో 27 నాటికి తీరం దాటుతుందని పేర్కొంది. మరోవైపు, సోమవారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**పిడుగుపాట్లకు ఇద్దరు మహిళల మృతి**

ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం పెండల్‌వాడ గ్రామానికి చెంది న నిర్మల (33), సంతోష్ దంపతులు ఆదివారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. నిర్మల సెల్‌ఫోన్ మరిచిపోవడంతో పొలం వద్దకు వెళ్లింది. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవడంతో ఆమె సెల్‌ఫోన్ తీసుకుని చెట్టు కింద నిలబడింది. ఆ సమయంలో పిడుగుపడి ఆమె అక్కడికక్కడే మరణించింది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గోలపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం వర్షం కురవడంతో వరి చేలో కలుపు తీస్తున్న శంకరమ్మ(30), నాగమ్మ(32) సమీపంలోని చెట్టు కిందికి వెళ్లి నిలబడ్డారు. పిడుగుపడటంతో శంకరమ్మ అక్కడికక్కడే మృతిచెందింది.

# రాజగోపాలరెడ్డి ఫ్రస్టేషన్ ఎందుకో?

నల్గొండ

కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం దొరికిన ప్రతిసారి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విభజిస్తున్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ఎండగడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమే.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత దానిని విస్మరించిందని రాజగోపాల్ రెడ్డి ఇటీవల తరచూ ఆరోపిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపి ఇలా మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన పరోక్షంగా పేర్కొంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఆయన మొహమాటం లేకుండా బయటపెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదవులు ఎలాగో ఇవ్వలేదు కనీసం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. పదవులు మీకే పైసలు మీకే అని కొద్దిరోజుల క్రితం అన్నాను... ఎవరినన్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ని అన్నాను తెలుసు కదా అని కార్యకర్తలతో కోమటిరెడ్డి అన్నారు. మన మునుగోడులో నియోజకవర్గంలో రోడ్డు కాంట్రాక్టర్లకు సిసి రోడ్డు కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. నేను మంత్రి దగ్గర పోయి అడిగినా కూడా రాలే.. వందసార్లు తిరిగినా రాలేదు అంటూ ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లు వలిగొండ చౌటుప్పల్ రోడ్డు చేయడం లేదు... పని చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమని అంటున్నారు అన్నారు కోమటిరెడ్డ రాజగోపాలరెడ్డి. బిల్లు ఏమో నా చేతిలో లేదు...ముఖ్యమంత్రి చేతిలో ఉంటుంది. నేను ముఖ్యమంత్రిని విమర్శించలేదు.. పార్టీని విమర్శించలేదు..కానీ ప్రజలు నన్ను పని చేయమని అడుగుతున్నారు. పదవులలో మీరే ఉంటారు..పైసలూ మీరే తీసుకుంటారు. మీ నియోజకవర్గాలకు పైసలు పోతున్నాయి... కనీసం నాకు పదవి ఇవ్వనందుకు మా నియోజకవర్గానికి డబ్బులు అయినా ఇవ్వండి అని కోమటి రెడ్డి విమర్శించారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి.. మునుగోడు నియోజకవర్గం సహకరించండి అంటూ విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోసం తనకు అన్యాయమైనా పర్వాలేదన చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకోండి... నాతోపాటు ఉంటే నేను పోరాడుతాను.. మళ్లీ ఎక్కడికైనా పోతే రమ్మంటే మళ్ళీ డబ్బులు అడిగే వారిని ఎన్నుకోకుండా మంచివారిని ఎన్నుకోండి అని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు..వర్షాలు కురిసి ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. శాసనసభలో తాను ఉండలేనని వ్యాఖ్యానించారు రాజగోపాల్ రెడ్డి.. ఇక గ్రూప్ 1 వ్యవహారంలోనూ రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేపాల్ తరహాలోనే యువత తిరగబడి ప్రభుత్వాన్ని కూల్చివేయడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదని.. నిరుద్యోగులను గాలికి వదిలేయవద్దని.. వారికి దారి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం వారు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సొంత పార్టీ నేతలు విమర్శిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంలోకి రావాలని.. ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందని.. ప్రజల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం.. హంగు ఆర్భాటాలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

## బిజినెస్

# అమెరికాకు తిరిగి వచ్చేయండి

హెచ్-1బీ వీసా విషయంలో ట్రంప్ తాజా నిర్ణయంతో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. మైక్రోసాఫ్ట్ మెటా వంటి ప్రధాన ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. %ఎ-1దీ% వీసాదారులందరూ కనీసం 14 రోజుల పాటూ అమెరికాను విడిచి వెళ్లొద్దని సూచించాయి. ప్రస్తుతం అమెరికా వెలుపల ఉన్న ఉద్యోగులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు రావాలని ఆదేశించాయి. అమెరికాలో తమ భవిష్యత్తు కోసం విదేశీ ఉద్యోగులు ఈ ఆదేశాలను పాటించాలని కోరాయి. ఈ మేరకు ఉద్యోగులకు ఆయా సంస్థలు అంతర్గత మెయిల్స్ పంపినట్లు తెలిసింది. హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు అంటే సెప్టెంబర్ 21 లోపు ఆలస్యం చేయకుండా అమెరికాకు తిరిగి వచ్చేయాలని మెటా, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఆదేశించాయి. అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ నిర్ణయంతో అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను




నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులకు కంపెనీలు సిద్ధంగా లేనట్లయితే వర్క్ వీసాపై వెళ్లేవారు ఇంటి ముఖం పట్టాల్సిందే. దీని ప్రభావం భారతీయ వృత్తి నిపుణులు, నైపుణ్యం కలిగిన చైనా కార్మికులపై ఆధారపడే టెక్ రంగంపై అధికంగా ఉండనుంది. అదేవిధంగా అగ్రరాజ్యంలో మాస్టర్స్ ప్రోగ్రామ్ చేయాలను కునే భారతీయుల ఆశలు ఆవిరయ్యే ప్రమాదం ఉన్నది. అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు టెక్ కంపెనీలకు ట్రంప్ నిర్ణయం పెద్ద దెబ్బే అని చెప్పాలి. ఎందుకంటే.. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

## బంగారం ధర పెరిగినా.. డిమాండ్ తగ్గదు!



భారతీయులకు బంగారంపై మక్కువ కొంత ఎక్కువే. ఈ కారణంగానే పెళ్లిళ్లకు, పండుగలకు గోల్డ్ కొనేస్తూ ఉంటారు. దీంతో ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగదారులలో ఒకటిగా అవతరించింది. భారతీయ కుటుంబాలు సుమారు 24,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నట్లు అంచనా. ఇది ప్రపంచ కేంద్ర బ్యాంకుల మొత్తం బంగారం నిల్వల కంటే ఎక్కువ. అయితే ప్రస్తుతం ధరలు భారీగా పెరిగాయి?. రాబోయి దసరా, దీపావళి సమయంలో పసిడి కొనుగోళ్లు ఎలా ఉండబోతున్నాయనే విషయాన్ని నిపుణులు అంచనా వేశారు. భారతదేశంలో పండుగ సీజన్ మొదలైంది. బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ప్రస్తుతం ఇండియన్ మార్కెట్లో ఒక గ్రామ్ 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 11,000 దాటింది. కాగా గత సంవత్సరం ఇదే సమయంలో.. బంగారం ధర రూ.7,500 మాత్రమే!. దీన్ని బట్టి చూస్తే 12 నెలల్లో పసిడి ధర ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. మనదేశంలో మొదటిసారి 10 గ్రాముల బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేసింది. ధర ఎంత పెరిగినా.. పండుగ సీజన్లో బంగారానికి డిమాండ్ పెరిగే సంకేతం ఉందని 'వరల్డ్ గోల్డ్ కౌన్సిల్' వెల్లడించింది. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రానున్నాయి. ఇది ప్రజల బడ్జెట్‌లో కొంత మిగులును మిగిల్చే అవకాశం ఉంది. ఈ మిగులు బడ్జెట్ బంగారం కొనుగోలుకు దారితీసే అవకాశం ఉంది. బంగారం ధరలకు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇందులో రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయాలు కొంత అస్తవ్యస్తంగా మారడం వల్ల.. ప్రపంచ దేశాల్లో భయం, అనిశ్చితి ఏర్పడింది. దీంతో కేంద్ర బ్యాంకులు మరింత బంగారం కొనుగోలు చేయడం ఆరంభించాయి. ట్రంప్ సుంకాలు ప్రకటించిన తరువాత బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారంపై ఇన్వెస్ట్ చేయడం మొదలుపెట్టారు. దీంతో గోల్డ్ కొనుగోలుచేసేవారి సంఖ్య కూడా పెరిగింది. ఓ వైపు శ్రావణమాసం.. మరోవైపు వస్తున్న పండుగ సీజన్. ఇవన్నీ కూడా బంగారం ధరలను మరింత పెంచేసాయి.

## 23 నుంచి ట్రూ కలర్స్ ఐపీఓ.. షేర్ల ధరలు ఎంతంటే..




**ముంబై:** డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్ల దిగుమతి, పంపిణీదారు ట్రూ కలర్స్ కంపెనీ ఐపీఓకి సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.128 కోట్లు సమీకరించనుంది. ఇందుకు ధరల శ్రేణి రూ.181%-%191గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మంగళవారం (సెప్టెంబర్ 23న) ప్రారంభమై... గురువారం ముగిస్తుంది. యాంకర్ ఇన్వె స్టర్లకు సెప్టెంబర్ 22నే బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. సమీకరించిన నిధుల్లో మూలధన అవసరాలకు రూ.48.90 కోట్లు, రుణ చెల్లింపులకు రూ.40.40 కోట్లు మిగిలిన ధనాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జీవైఆర్ క్యాపిటల్ అడ్వైజర్స్ బుకింగ్ రన్నింగ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి. 2021 అక్టోబర్‌లో ఏర్పాటైన ట్రూ కలర్స్ సంస్థ కోనికా మినోల్టా, హోప్‌టెక్, ఐటెన్, పెంగ్డా, స్కైజెట్ వంటి బ్రాండ్ల నుండి డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్లను దిగుమతి చేసుకొని పంపిణీ చేస్తోంది.

## ఎస్ఎస్ఈలో మరిన్ని ట్రస్ట్‌లకు చోటు



సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజీ(ఎస్ఎస్ఈ) ప్లాట్‌ఫామ్‌ను మరింత విస్తృతపరిచేందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా నిర్ణయించింది. దీనిలో భాగంగా ఎస్ఎస్ఈ ద్వారా నిధుల సమీకరణకు మరిన్ని చారిటబుల్ ట్రస్ట్‌లను అనుమతించనుంది. ఈ బాటలో లిస్టింగ్ పరిధిని పెంచుతూ సర్క్యులర్‌ను జారీ చేసింది. ఇందుకు లాభాపేక్షలేని సంస్థ(ఎన్‌పీవో)ల నిర్వచనాన్ని విస్తృతం చేసింది. దీంతో ఎస్ఎస్ఈ లిస్టింగ్ పరిధిలోకి మరిన్ని సంస్థలు చేరనున్నాయి. ఇందుకు అనుగుణంగా 1908 ఇండియన్ రిజిస్ట్రేషన్ చట్టం, సంబంధిత రాష్ట్ర సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం, 1956 కంపెనీల చట్టంలో భాగంగా సెక్షన్ 25కింద రిజిస్టరైన కంపెనీలను తాజా మార్గదర్శకాలలోకి చేర్చింది. అయితే ఈ సంస్థల జవాబుదారీతనాన్ని పెంచుతూ సంబంధిత నిబంధనలను సైతం ప్రకటించింది. ఎలాంటి సెక్యూరిటీలను లిస్ట్‌చేయని ఎన్‌పీవోలు ఏఐఆర్ నివేదికను సొంతంగా రూపొందించి దాఖలు చేయవలసి ఉంటుంది. తద్వారా ఎన్‌పీవో ప్రధాన కార్యకలాపాలతోపాటు ఏడాది పొడవునా చేపట్టిన ప్రోగ్రామ్‌లు, మధ్యవర్తిత్వాలు, ప్రాజెక్టులను వివరణలతో తెలియజేయవలసి ఉంటుంది. ఆయా సంస్థల ప్రాధాన్యతను గుర్తించేలా వీటిని రూపొందించవలసి ఉంటుంది.

## స్పోర్ట్స్

## పాక్‌తో పోరు.. ఆ ఇద్దరిపై వేటు!..

# భారత తుదిజట్టు ఇదే!

ఆసియా కప్ టీ20-2025 టోర్నమెంట్లో అసలైన పోటీ మొదలైంది. లీగ్ దశలో సత్తా చాటిన టీమిండియా, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ సూపర్-4కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టైటిల్ వేటలో భాగంగా బంగ్లా- లంక మధ్య శనివారం జరిగిన మ్యాచ్‌లో.. బంగ్లాదేశ్ సంచలన విజయం సాధించింది.

**బంగ్లా సంచలన విజయంతో**

ఆఖరి వరకు పట్టువదలకుండా పోరాడి.. శ్రీలంకను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి.. ముందంజ వేసింది. ఇక ఆదివారం (సెప్టెంబరు 21) నాటి మ్యాచ్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థులు భారత్- పాకిస్తాన్ తలపడనున్నాయి. దుబాయ్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో భారత తుదిజట్టులో కీలక మార్పు జరిగే అవకాశం ఉంది.

**బుమ్రా రీఎంట్రీ.. ఆ ఇద్దరిపై వేటు**

లీగ్ దశలో ఆఖరిగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకున్న ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడం లాంఛనమే. అదే విధంగా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా తిరిగి జట్టులోకి రానున్నాడు. ఈ క్రమంలో యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలపై వేటు పడే అవకాశాలు ఉన్నాయి.

**అక్షర్ దూరమైతే మాత్రం**

అయితే, ఒమన్‌తో మ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గాయపడిన విషయం తెలిసిందే. క్యాచ్ అందుకునే క్రమంలో కిందపడిన



అక్షర్ తల మైదానాన్ని బలంగా కొట్టుకోవడంతో.. అతడు గ్రౌండ్ వీడి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కూడా మళ్లీ ఫీల్డింగ్‌కు రాలేదు. ఈ నేపథ్యంలో పాక్‌తో మ్యాచ్‌కు అక్షర్ దూరమయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే అర్ష్‌దీప్ లేదంటే హర్షిత్‌లలో ఒకరు తమ స్థానాన్ని నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో టీమిండియా తరఫున వంద వికెట్ల క్లబ్‌లో చేరిన అర్ష్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గుచూపుతుందా?.. లేదంటే హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ప్రియ శిష్యుడు హర్షిత్‌కు ఓటు వేస్తుందా? అన్నది చూడాల్సి ఉంది. ఈ స్వల్ప మార్పులు మినహా భారత్ పాత జట్టుతోనే పాక్‌తో బరిలో దిగే అవకాశం ఉంది.

**గ్రూప్-ఎ టాపర్‌గా టీమిండియా**

గ్రూప్-ఎలో భాగంగా యూఏఈ, పాకిస్తాన్, ఒమన్ జట్లపై హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమిండియా.. టాపర్‌గా సూపర్-4లో అడుగుపెట్టింది. ఇదే గ్రూపు నుంచి యూఏఈ, ఒమన్‌లపై విజయాలతో పాక్ కూడా సూపర్-4కు అర్హత సాధించింది. మరోవైపు.. గ్రూప్-బిలో అఫ్గనిస్తాన్, హాంకాంగ్‌లను ఎలిమినేట్ చేసి.. శ్రీలంక, బంగ్లాదేశ్ క్వాలిఫై అయ్యాయి.

**భారత తుదిజట్టు అంచనా:**

అభిషేక్ శర్మ (ఓపెనర్), శుబ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్-ఓపెనర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్-బ్యాటర్), తిలక్ వర్మ (బ్యాటర్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్ బ్యాటర్), శివం దూబే (ఆల్‌రౌండర్), హార్దిక్ పాండ్యా (ఆల్‌రౌండర్), అక్షర్ పటేల్ (ఆల్‌రౌండర్)/అర్ష్‌దీప్ సింగ్ (పేసర్), వరుణ్ చక్రవర్తి (స్పిన్నర్), కుల్దీప్ యాదవ్(స్పిన్నర్), జస్‌ప్రీత్ బుమ్రా (పేసర్)

## రెండు స్వర్ణ పతకాలు.. తొలి భారత అథ్లెట్‌గా వేల్‌కుమార్



ఇంటర్నెట్ డెస్క్: నార్వే వేదికగా జరిగిన ప్రపంచ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. ఆదివారం నిర్వహించిన 42 కి.మీ మెన్స్ మారథాన్‌లో స్వర్ణం గెలిచాడు. అంతకుముందు 1000 మీటర్ల స్ప్రింట్‌లోనూ స్వర్ణం, 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య నెగ్గాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా రికార్డు నమోదు చేశాడు. అలాగే మూడు పతకాలు సాధించిన ఏకైక భారత అథ్లెట్.

చాలా కష్టమైనా సరే..

1000 మీటర్ల స్ప్రింట్‌తో పోలిస్తే 42 కి.మీ మారథాన్ చాలా కష్టమైంది. అద్భుతమైన నైపుణ్యాలు ఉంటే కానీ ఇందులో విజయం సాధించలేరు. సుదీర్ఘంగా సాగే రేసును వ్యూహాత్మకంగా పూర్తి చేయాలి. వేల్‌కుమార్ తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాడు.

## ఇంగ్లండ్‌పై హిట్.. ఆసియా కప్‌లో ఫ్లాఫ్.. గిల్ ఎందుకిలా..?



భారత టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. కెప్టెన్‌గా మొదటిదైన ఇంగ్లండ్ గడ్డపై సెంచరీల మోతతో అత్యధిక పరుగుల వీరుడిగా అవతరించిన గిల్.. ఆసియ దేశాల టోర్నీలో మాత్రం అలవోకగా వికెట్ ఇచ్చేస్తున్నాడు. అభిషేక్ శర్మకు జోడీగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్న అతడు మూడు మ్యాచుల్లో కలిపి 35 రన్స్ చేశాడంతే. టెక్నిక్ పరంగా తిరుగులేని గిల్ పొట్టి ఫార్మాట్‌కు తగ్గట్టు దూకుడుగా ఆడబోయి వెనుదిరుగుతున్నాడు. అభిషేక్ తరహాలో దంచికొట్టబోయిన గిల్.. బౌలర్ల వ్యూహంలో చిక్కుకొని డగౌట్ చేరుతున్నాడు. దాంతో.. సూపర్-4 లో ఆదవారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌లోనైనా ఈ డాషింగ్ బ్యాటర్ విలువైన ఇన్నింగ్స్ ఆడాలని కెప్టెన్ సూర్య, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యువకెరటం గిల్‌కు మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా అమూల్యమైన సలహా ఇచ్చాడు. 'ఆసియాకప్‌లో అంచనాలను అందుకుంటూ అభిషేక్ ఇరగదీస్తున్నాడు. అతడు 200 స్ట్రయిక్ రేటుతో ఆడుతూ జట్టుకు శుభారంభం ఇస్తున్నాడు. మెరుపు వేగంతో షాట్లు ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడిలో పడేస్తున్నాడు. కానీ, గిల్ మాత్రం అట్టర్ ఫ్లాఫ్ అవుతున్నాడు. ఎందుకుంటే.. అతడు అభిషేక్‌లా దూకుడుగా ఆడాలని చూస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో యూఏపై 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన వైస్ కెప్టెన్ .. పాక్‌పై స్వల్ప స్కోర్‌కే ఆయూబ్ ఓవర్లో ఔటయ్యాడు. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ఒమన్‌పై చెలరేగిపోతాడనుకుంటే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు గిల్. టీ20ల్లో సంజూ శాంసన్ బదులు ఓపెనర్ ఛాన్స్ కొట్టేసిన గిల్ అతడిలా ఆడే క్రమంలో విఫలమవుతున్నాడు. ఇదంతా దూకుడుగా ఆడాలనే తాపత్రయంతో వచ్చిన ఇబ్బంది. అలా కాకుండా గిల్ ఐపీఎల్‌లో ఎలాగైతే తనదైన స్టయిల్లో ఎక్కువ ఓవర్లు ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించేవాడో.. ఇకపై సూపర్ 4 మ్యాచుల్లోనూ అదే చేయాలి. అతడు కనీసం ఏడు నుంచి 10 ఓవర్లు నిలబడితే చాలు పరుగులు వాటంతటవే వస్తాయి. ఒకవేళ గాయంతో బాధపడుతున్న అక్షర్ పటేల్ పాక్‌పై ఆడకుంటే.. బ్యాటింగ్ బలం తగ్గుతుంది. అందుకే.. దాయాదిపై గిల్ ఎక్కువ ఓవర్లు ఆడాల్సి వస్తుంది' అని చోప్రా వెల్లడించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో ఇంగ్లండ్ పర్యటనకు సారథిగా ఎంపికైన గిల్.. తనలోని విధ్వంసక బ్యాటర్‌ను ప్రపంచానికి చూపించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో 75.40 సగటుతో నాలుగు సెంచరీలు బాదిన అతడు ఏకంగా 754 పరుగులు సాధించాడు. కానీ.. దుబాయ్‌లో టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో మాత్రం తేలిపోతున్నాడీ రన్ మెషీన్. దాంతో.. మిడిలార్డర్‌పై ఎక్కువ భారం పడుతోంది. అలాకాకుండా ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడినట్టు నిదానంగా మొదలెట్టి.. ఆఖర్లో సునామిలా చెలరేగాడంటే సూపర్ 4 దశలోనూ భారత జట్టుకు తిరుగులేనట్టే.




## ఓటీటీలోకి ఫహాద్ ఫాజిల్ కొత్త మూవీ..

మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'ఓడుం కుతిర చాదుం కుతిర' ఈ సినిమాలో కొత్త లోకతో సూపర్ హిట్ అందుకున్న ల్యాణి ప్రియదర్శన్ రేవతి పిళ్లై కథానాయికలుగా నటించారు. ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 26 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది.



# మరోసారి రిస్క్ చేస్తున్న రాజశేఖర్..

## వర్కౌట్ అయ్యేనా?

హీరో రాజశేఖర్ వెండితెరపై కనిపించి చాలా రోజులైంది. ఆయన హీరోగా నటించిన చివరి చిత్రం 'శేఖర్'. 2022లో ఈ మూవీ రిలీజైంది. ఆ తర్వాత ఆయన హీరోగా నటించిన చిత్రాలేవి ప్రేక్షకుల ముందుకు రాలేదు కానీ నితిన్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'(2023)లో క్యామియో రోల్ ప్లే చేసి ఆకట్టుకున్నాడు. చాలా కాలం తర్వాత రాజశేఖర్ మళ్లీ ఓ సినిమా చేయబోతున్నాడట. అది కూడా రీమేక్. తమిళ్‌లో పెద్ద హిట్ అయిన 'లబ్బర్ పందు' సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట రాజశేఖర్. హరీష్ కళ్యాణ్- దినేష్ ప్రధాన పాత్రల్లో నటించిన 'లబ్బర్ పందు' సినిమాను తమిళరాసన్ పంచముత్తు దర్శకత్వం వహించారు. గల్లీ క్రికెట్ బ్యాక్?డ్రాప్?తో వచ్చిన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట. ఒరిజినల్‌లో దినేష్ చేసిన పాత్రను తెలుగులో రాజశేఖర్ చేస్తున్నారట. విశ్వదేవ్ రాచకొండ మాతృకలో అర్జున్ కళ్యాణ్ చేసిన పాత్రను చేస్తున్నాడట. రాజశేఖర్ తనయురాలే ఇందులో హీరోయిన్‌గా కనిపించనుందట. ఓటీటీ వాడకం పెరిగిన తర్వాత రీమేక్ చిత్రాలేవి వర్కౌట్ కావడం లేదు. ఒక భాషలో హిట్టయిన సినిమాను..ఓటీటీలో అన్ని ప్రాంతాల వారు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో రాజశేఖర్ రిస్క్ చేసి రీమేక్ చేస్తున్నాడు. ఒకప్పుడు ఆయన రీమేక్ చేసిన చిత్రాలన్నీ సూపర్ హిట్‌గా నిలిచాయి. కానీ ఇప్పుడు పరిస్థితుల మారాయి. ఆయన రీమేక్ చేసిన గడ్డం గ్యాంగ్, శేఖర్ చిత్రాలు సైతం బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. అయినా కూడా రాజశేఖర్ మళ్లీ రీమేక్‌నే నమ్ముకున్నాడు. మరి ఆయన రిస్క్ ఫలిస్తుందో లేదో చూడాలి.

## ఇండియన్ ఐకాన్‌కు దక్కిన గౌరవం.. మోహన్ లాల్‌కు ఎన్టీఆర్ విషెస్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. సినీ రంగంలో అందించే ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. నిజమైన ఇండియన్ సినిమా ఐకాన్‌కు దక్కిన గౌరవమని ట్వీట్ చేశారు. కాగా.. కేంద్ర ప్రభుత్వం 2023 ఏడాదికి గానూ సినీ పరిశ్రమలో అందించే అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన జనతా గ్యారేజ్ చిత్రంలో మోహన్ లాల్ కీలక పాత్రలో కనిపించారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. 2016లో వచ్చిన ఈ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించింది. కాగా.. మోహన్ లాల్ మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించారు.

## అట్లీకి బర్త్‌డే విషెస్ తెలిపిన అల్లు అర్జున్



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ప్రముఖ తమిళ దర్శకుడు అట్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 21న అట్లీ పుట్టినరోజు కావడంతో బన్నీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు అట్లీ. ఈ సంవత్సరం నీకు గొప్పగా ఉండాలని కోరుకుంటున్నాను. నువ్వు మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మీరు సృష్టిస్తున్న సినిమాటిక్ మాయాజాలాన్ని అందరూ అనుభవించే వరకు వేచి ఉండలేను అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. అట్లీ గతంలో 'రాజా రాణి', 'తెరి', 'మెర్సల్', 'బిగిల్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తమిళ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ప్రస్తుతం అట్లీ అల్లు అర్జున్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో దీపిక పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది.



# దీపికా పదుకొణె స్థానంలో స్టార్ హీరోయిన్.. రేసులో ఇద్దరు

'కల్కి 2898 ఏడీ' సినిమా నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొణెను తప్పించిన తర్వాత ఆ స్థానాన్ని భర్తి చేసేది ఎవరు అనే ప్రశ్న చాలామందిలో ఉంది. ఈ విషయంలో ఇప్పటికే పెద్ద ఎత్తున చర్చ కూడా జరుగుతుంది. ఈ ఏడాది చివరిలో సీక్వెల్ షూటింగ్ ఉంటుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పుడు సడెన్‌గా దీపికను తప్పించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కల్కిలో దీపికా పదుకొణె పర్‌ఫార్మెన్స్ చాలా బాగుందని, తన క్యారెక్టర్‌లో ఆమె లీనమై నటించారని టాక్ ఉంది. ఇప్పుడు ఆ స్థానాన్ని రీప్లేస్ చేసే ఏకైక హీరోయిన్ అనుష్క మాత్రమేనని సోషల్‌మీడియాలో చాలామంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. దీపిక పదుకొణెను రీప్లేస్ చేసే హీరోయిన్ కోసం కల్కి యూనిట్ ఇప్పటికే వేట మొదలు పెట్టింది. ఈ క్రమంలో సోషల్‌మీడియాలో ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభాస్-అనుష్క కలిసి మరోసారి సినిమా చేస్తే చూడాలని అభిమానులతో పాటు నెటిజన్లు కూడా కోరుతున్నారు. బాహుబలి తర్వాత మళ్లీ వీరిద్దరూ కలిసి ఎక్కడా కూడా కనిపించలేదు. అందువల్ల దీపిక స్థానాన్ని అనుష్కతో భర్తీ చేస్తే సినిమాకు మరింత జోష్ రావడం ఖాయం అంటున్నారు.బాహుబలిలో గర్భవతిగా అనుష్క కనిపించిన విషయం తెలిసిందే. కల్కిలో కూడా దీపిక గర్భవతిగానే కనిపిస్తుంది. దీంతో ఎక్కువ మంది ఇదే కంటిన్యూటీని కోరుకుంటున్నారు. 'కొత్త లోక' సినిమాతో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న 'కళ్యాణి ప్రియదర్శన్'ను కల్కి కోసం ఎంపిక చేసినా బాగుంటుందని కొందరు చెబుతున్నారు. కొత్త లోక సినిమాలో ఆమె సూపర్ యోధగా నటించి అభిమానులను మెప్పించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో నయనతార, అలియా భట్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయంలో చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ త్వరలో అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది.



# రామ్ చరణ్ సరసన కృతి సనన్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో పెద్ది సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా వస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ భారీ అంచనాలు క్రియేట్ చేసింది. ఇందులో చరణ్ ఊరమాస్ అవతారంలో కనిపించనున్నాడు. అలాగే పక్కా మాస్ యాక్షన్ హీరోగా చాలా కాలానికి థియేటర్లలో విధ్వంసం సృష్టించేందుకు రెడీ అయ్యారు చరణ్. దీంతో ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. ఈ సినిమాతోపాటు చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయనున్నారు. వీరిద్దరి కాంబోలో ఇదివరకు వచ్చిన రంగస్థలం సినిమా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరి కాంబో మరోసారి రిపీట్ కావడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. పాన్ ఇండియా లెవల్లో ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. దీంతో ఇప్పుడు హీరోయిన్ ఎవరనే విషయంపై నెట్టింట చర్చ నడుస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఫిల్మ్ వర్గాల్లో ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది. ఈ సినిమాలో చరణ్ జోడిగా బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ ను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. గతంలో సుకుమార్, మహేష్ బాబు కాంబోలో వచ్చిన నేనొక్కడినే సినిమాతో కథానాయికగా పరిచయమైంది కృతి. ఆ తర్వాత దోచేయ్, ఆదిపురుష్ వంటి చిత్రాల్లో నటించింది. ఈ ముద్దుగుమ్మ నటించిన ఈ మూడు సినిమాలు అంతగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్ కు మకాం మార్చిన కృతి.. ఇప్పుడు చాలా కాలం తర్వాత రామ్ చరణ్ సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.